జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 27 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 19 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర ఋతువు, సూర్యోదయం : 06:20 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

**స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు**
**మీడియాతో విపక్షనేత రాహుల్**

న్యూఢిల్లీ,మార్చి26(ప్రజాజ్యోతి): లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న

మిగతా1 2లో..

## 14 ఏళ్లలో 81శాతం తగ్గిన నక్సల్స్ హింస

**హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ మృతుల**

న్యూఢిల్లీ,మార్చి 26(ప్రజాజ్యోతి): గడచిన 14 ఏళ్లలో దేశంలో నక్సల్ హింస 81 శాతం తగ్గిందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ బుధవారం రాజ్యసభకు తెలిపింది. 2010 నుండి 1,936 సంఘటనలతో గరిష్టస్థాయిలో ఉందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ

మిగతా 2లో..

# ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం

**బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్**



- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన
- ఉపఎన్నికల ప్రచారంపై సీఎం ఘాటు వ్యాఖ్యలు
- బీఆర్‌ఎస్ బాటలో మేం నడవడం లేదన్న సీఎం రేవంత్
- సీఎం వ్యాఖ్యలపై అసెంబ్లీలో బీఆర్‌ఎస్, ఎంఐఎం ఆందోళన

హైదరాబాద్,మార్చి26(ప్రజాజ్యోతి): బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ

మిగతా 2లో..

## భూభారతిపై వాడీవేడి చర్చ

- భూభారతి కాదు.. భూహారతి అన్న పల్లా
- ధరణి పేరుతో బీఆర్ఎస్ దగా చేసింది
- అందుకే ధరణిని బంగాళాఖాతంలోకి విసిరాం
- పల్లా వ్యాఖ్యలకు భట్టి ఘాటు సమాధానం
- వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్



హైదరాబాద్,మార్చి26(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మిగతా 2లో..

## కేటీఆర్ వర్సెస్ భట్టి

- అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం
- కమీషన్ లేనిదే పనులు కావడం లేదంటూ కేటీఆర్ ఆరోపణలు
- నిరూపించకపోతే.. క్షమాపణలు చెప్పాలని భట్టి డిమాండ్
- భట్టి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన
- అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కుస్తున్నారు
- సభా నిబంధనలకు విరుద్ధంగా సీఎం ప్రకటన
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జడ్జిమెంట్ ఎలా ఇస్తారు?
- అందుకే సభనుంచి వాకౌట్ చేశామన్న హరీష్ రావు

హైదరాబాద్, మార్చి26(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ.. స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ

మిగతా 2లో..

## తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

**శాంతిభద్రతల విషయంలో రాజీలేదు**
**గత బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా వ్యవహరించడం లేదు**
**శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

హైదరాబాద్,మార్చి26(ప్రజాజ్యోతి): శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు రూ.185 కోట్లు బాధితులకు

మిగతా 12లో..

## రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

- 30న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం
- అసెంబ్లీలో స్పష్టంచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,మార్చి26(ప్రజాజ్యోతి): రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు

మిగతా 2లో..

## నీటి, కరెంట్ కష్టాల్లో అల్లాడుతున్న తెలంగాణ

- పచ్చని పొలాలు మాయమైపోయాయి
- మాజీ మంత్రి కేటీఆర్ మండిపాటు
- కాళేశ్వరం ఎలా వినియోగించాలో చూపిస్తాం
- చేతగాకపోతే తప్పుకోవడం మేలు
- దోచుకోవడం..దాచుకోవడం కాంగ్రెస్ నైజం
- ఎండిన పంటపొలాలను పరిశీలించిన జగదీశ్ రెడ్డి

**ఒకవైపు నీటి కష్టాలు.. మరోవైపు కరెంట్ కోతలతో రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాపాలనలో ప్రగతి అధోగతిగా మారిందని తెలిపారు. సాగునీళ్లు ఆగిపోయాయని.. వ్యవసాయం ఆగమైందని పేర్కొన్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో పచ్చని పొలాలు మాయమైపోయాయని కేటీఆర్ అన్నారు. పంట చేలు పశువులకు మేతగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో మాయమైన బోరు బం డ్లు.. 15 నెలల కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన మూలంగా గ్రామాల్లో సాగునీటి కోసం మళ్లీ బోరు బండ్లు ప్రత్యక్షమయ్యాయని అన్నారు.**

హైదరాబాద్,మార్చి26(ప్రజాజ్యోతి): కేసీఆర్ పాలనలో మిషన్ భగీరథతో ఇంటింటికి అందిన తాగునీళ్లు.. నేడు మళ్లీ



తాగునీటి కోసం బోర్లు, బావులు, ట్యాంకర్లను ఆడబిడ్డలు ఆశ్రయిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. నాడు ఎండాకాలంలో మత్తళ్లు దుంకిన చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు.. నేడు రైతన్నలపై కక్షగట్టిన కాంగ్రెస్ పాలనలో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు వట్టిపోయాయని, పంటచేలు ఎండుతున్నాయని అన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ పాలన తెచ్చిన కరువు అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి ఏమి లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. బుధవారం చివ్వెంల మండలం మొగ్గాయగూడెంలో ఎండిపోయిన పంట పొలాలను బీఆర్ఎస్ నేతలతో కలిసి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సోయిలేకుండా ప్రవర్తిస్తోందని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ తీసుకున్నడు.. కానీ దానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని విమర్శించారు. పాలన చేతగాక పోతే మాకు అప్పగించండి.. కాళేశ్వరం నీటిని ఏ విధంగా విడుదల చేయాలో చేసి చూపిస్తామని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికతో తెలంగాణను భారతదేశంలోనే నెంబర్ వన్‌గా చేశాడని.. కాంగ్రెస్ వచ్చాక ఆర్థిక రంగం మొత్తం కుదేలై వెనకబడే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. ఈ ఏడాది ప్రజల ఖజానాకు రావాలసిన రూ.15 వేల కోట్ల డబ్బులు మీ జేబుల్లోకి పోయిందని స్పష్టంగా అర్థమవు తుందని ఆరోపించారు. తెలంగాణ కోసం కేసీఆర్ పడ్డ పదేళ్ల కష్టం నామరూపల్లె లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏండ్లలో అభివృద్ధి చేసి చూపిస్తే సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ తెలంగాణను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం సాగునీరు ఇస్తే కొన్ని పొలాలైనా చేతికొచ్చే అవకాశం ఉ ందన్నారు. ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం.. చివరి పంటకు సాగుకైన నీటిని విడుదల చేయాలన్నారు.

## భద్రాచలంలో కుప్పకూలిన ఆరందతస్థుల భవనం

**ఇద్దరు మృతి.. పలువురికి గాయాలు**
**శిథిలాలు తొలగిస్తే.. మృతుల సంఖ్యపై స్పష్టత**
**నాసిరకం నిర్మాణం కారణంగానే కూలిందన్న వాదన**

భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 26(ప్రజాజ్యోతి): భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల

మిగతా 12లో..

## మాజీ సర్పంచ్ హత్య కేసులో నిర్లక్ష్యం

**సూర్యపేట డీఎస్పీ రవిపై వేటు**

సూర్యాపేట,మార్చి26(ప్రజాజ్యోతి): సూర్యపేట డీఎస్పీ రవిపై వేటు పడింది. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాలలో ఇటీవల జరిగిన గ్రామ మాజీ సర్పంచి మెంచు చక్రయ్య గౌడ్ మర్డర్ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై పోలీస్ ఉన్నతాధికారులు డీఎస్పీపై చర్యలు తీసుకున్నారు. ఆయనను డీజీపీ ఆఫీసుకు అటాచ్ చేస్తూ ఐజీ

మిగతా 2లో..

## తెలంగాణలో నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

**వందశాతం రాయితీతో రూ. 50 వేల యూనిట్లు**

హైదరాబాద్, మార్చి26(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో యువ వికాసం పథకం నిరుద్యోగులకు వరంగా మారింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు ప్రత్యేకంగా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. యువతకు స్వయం ఉపాధి కోసం సహాయం చే యడానికి ప్రభుత్వం వివిధ చర్యలను అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ జనాభా ప్రాతిపదికన యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను కలెక్టర్లు మండలాలు, సంక్షేమ వర్గాల జనాభా ఆధారంగా యూనిట్లు మంజూరు చేయనున్నారు. రూ.50 వేల విలువైన యూనిట్లకు 100 శాతం రాయితీ కల్పిస్తారు. ఈ పథకం విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా అర్హులైన యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విధివిధానాలు ఇలా ఉన్నాయి. కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మొత్తం యూనిట్లలో 25 శాతం మహిళలకు.. దీనిలో వితంతు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి.




తెలంగాణ ఉద్యమం, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో పాల్గొన్నవారికి.. స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తు ఫారమ్‌ను పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసి.. సంబంధిత పత్రాలను జతచేసి మున్సిపల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేయాలి. ఇటువంటి పథకాల ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించబడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షల రూపాయల కుటుంబ ఆదాయం, పట్టణాల్లో 2 లక్షల రూపాయల ఆదాయం ఉన్న వారు ఈ పథకంలో భాగస్వామి కావచ్చు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు కొన్ని ముఖ్యమైన పత్రాలు జతచేయాలి. వాటిలో రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలి. ఎంపికైన వారికి 15 రోజుల పాట ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తారు. ఆ తర్వాత యూనిట్లను మంజూరు చేసి.. అవసరం అయిన వారికి సహాయం చేస్తారు. ఇక యూనిట్ గ్రౌండ్ చేసిన వారికి ఆరు నెలల నుంచి ఏడాది వరకు నిపుణుల ఆధ్వర్యంలో సాంకేతిక శిక్షణ ఇస్తారు. వ్యవసాయం కాకుండా ఇతర పథకాలకు దరఖాస్తు చేసిన వారి వయస్సు 21 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలి. వ్యవసాయ పథకాలకు అయితే 21 నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న వారు అర్హులు. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా.. ఏప్రిల్ 5 చివరి తేదీగా నిర్ణయించారు. తర్వాత ఏప్రిల్ 6 నుంచి 20 వరకు మండలస్థాయి కమిటీల ద్వారా అర్హులను ఎంపిక చేస్తారు. జూన్ 2 తర్వాత అర్హులకు మంజూరు పత్రాలు జారీ చేస్తారు.

# సంపాదకీయం

## పర్యావరణ విధ్వంసం!

దేశంలో ఎండలు ముదురుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లోనూ ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. కోతుల బెడద నుంచి ఇప్పటికీ రక్షణకు కార్యాచరణ కానరావడం లేదు. అడవులను వదిలి అవి గ్రామాల్లో తిష్టవేశాయి. ఇక ప్రజలు మొక్కలు పెంపకాన్ని వదిలి చల్లదనం కోసం కూలర్లు, ఏసీలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టారు. ఇదంతా ప్రభుత్వాల పని అన్నట్లుగా ప్రజల భావన ఉంది. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటూ ఇంతకాలం ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. హరితహారంలో 200 కోట్లమొక్కలు నాటామని ఘనంగా చెప్పుకున్న బిఆర్ఎస్ పాలకులు వాటి ఆనవాళ్లు ఎక్కడో చూపితే బాగుండేది. అలా జరిగితే కనీస మార్పు వచ్చి ఉండేది. చంద్రబాబు ఉమ్మడి ఏపిలో ఇలాంటి ప్రచారాలే చేసినా ఎక్కడా మొక్కల జాడలేదు. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగిల్ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు పర్యావరణ విధ్వంసానికి కారణ మవుతున్నాయి. వాగులువంకలు జాడలేకుండా పోయింది. కొండలు, గుట్టలను తవ్వేస్తున్నాం. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా ఫలితం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటిలే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరి స్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకుంటున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కోట్లాదిమంది చేస్తున్న విధ్వంసం అంటే ప్లాస్టిక్ వాడిపడేం, చెత్తాచెదారం తీసివేయడం వేలల్లో ఉన్న పారిశుద్య సిబ్బందికి సాధ్యం కాదు. కనీసం ఇక్కడైనా ప్రజలను కట్టుబాట్లు పెట్టివుంటే బాగుండేది. ప్రజలు పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. పర్యావరణ విధ్వంసం పై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుం డటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తు న్నారు. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నది అలవాటు కావాలి.

### రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

మొదటిపేజీ తరువాయి..

ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్‌ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# భూభారతిపై వాడీవేడి చర్చ

మొదటిపేజీ తరువాయి..

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బీఆర్ఎస్ ధరణిపేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలకు మాకు అధికారం కట్టబెట్టారని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అన్ని వర్గాలతో చర్చించాకే భూభారతి తెచ్చామని అన్నారు. భూభారతి కాన్సెప్ట్ తో ఈసారి ఎన్నికలకు వెళ్తామని.. ధరణి కాన్సెప్ట్ తో బీఆర్ఎస్ నేతలు ఎన్నికలకు రాగలరా అంటూ మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తారో చూద్దామని అన్నారు. బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.

వీఆర్ఏ వ్యవస్థను మళ్లీ తీసుకొస్తామని.. వీఆర్ఏలు కావాలని ప్రజలు అడుగుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి. అసత్యాన్ని సత్యం చేసేందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారాస ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ఆ పార్టీని ఓడించారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత ప్రభుత్వం ఏవిధంగా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసు. వాళ్లకు ప్రత్యేకమైన గౌరవం ఇస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని పొంగులేటి చెప్పారు. ధరణి పోర్టల్ పై ప్రజలు తీర్పు ఇచ్చారు.. మా సభ్యులే కాదు.. మీ వైపు ఉన్న సభ్యులు కూడా ఇబ్బంది పడ్డారు.. ధరణిలో ఏర్పడిన సమస్యలతో తమ భూముల సమస్యలు పరిష్కారం కోసం నా దగ్గరికి పలువురు ఎమ్మెల్యేలు వస్తున్నారు వెల్లడించారు. మేము వచ్చే ఎన్నికల్లో భూ భారతి గురించి చెప్పి ఎన్నికలకు పోతాం.. బీఆర్ఎస్ ధరణి పేరుతో ఎన్నికలకు వెళ్తారా? అని ప్రశ్నించారు. మీకు మాట్లాడే నైతిక హక్కు లేదు.. ధరణి తెచ్చి రూల్స్ అసలు ఫ్రేమ్ చేయలేదు.. మేము చట్టం తెచ్చి రూల్స్ సిద్ధం చేస్తున్నాం.. మీరు మాకు చెప్పడం ఎందుకు అని ప్రశ్నించారు. పేదలకు మేము ఇందిరమ్మ ఇండ్ల ఇస్తున్నాం.. వాళ్ళ మాదిరిగా మేము పార్టీల కార్యకర్తలు ఇవ్వం అని తెలిపారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇక, ఇందిరమ్మ కమిటీ ఛైర్మన్ సర్పంచ్.. మీలాగా బీఆర్ఎస్ నాయకులను పెట్టలేదు.. సభను పదే పదే తప్పుదోవ పట్టిస్తున్నారు అని మంత్రి పొంగులేటి తీవ్రంగా మండిపడ్డారు.

# కేటీఆర్ వర్సెస్ భట్టి

మొదటిపేజీ తరువాయి..



వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు. పార్ట్-బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కమీషన్లతోనే కాంగ్రెస్ పాలన సాగుతుందని బీఆర్ఎస్ సభ్యులు అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బుధవారం కేటీఆర్ మాట్లాడిన తరువాత భట్టి కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటుగా స్పందించారు. దీనిపై బీఆర్ఎస్ శ్రేణులు వద్దురా నాయనా 20 పర్సంట్ పాలన అంటూ.. అసెంబ్లీ ఎమ్మెల్యేల ప్రవేశ ద్వారం వద్ద నిరసన తెలిపారు. ఇది పర్సంటేజ్‌ల పాలన అంటూ బీఆర్ఎస్ నినాదాలు నినాదాలు చేశారు. ఇదేమి ప్రభుత్వం.. 20 శాతం, 30 శాతం పర్సంటేజీల ప్రభుత్వం అని కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ఉదయం శాసనసభలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా సచివాలయంలో కమీషన్లపై, కాంట్రాక్టర్ల ధర్నా గురించి కేటీఆర్ ప్రస్తావించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క స్పందిస్తూ.. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అన్నారు. భట్టి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనుచిత వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదని పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అందుకే తాము సభలో అభ్యంతరం చెప్పామని, నిరసనగా వాకౌట్ చేశామని అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చుని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరుగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలను మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకని ప్రశ్నించారు. రూ. 5000 కోట్లు- ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? అని ప్రశ్నించారు. జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం. ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వండని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాడి కాపాడింది.. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చిందని, వాటిని కాపాడకుండా అమ్మితే ఎలా అన్నారు.

### 14 ఏళ్లలో 81శాతం తగ్గిన నక్సల్స్ హింస

మొదటిపేజీ తరువాయి..

పేర్కొంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రారు నేడు రాజ్యసభలో మాట్లాడుతూ.. 2024లో నక్సల్ వయెలెన్స్ సంఖ్య 374కి తగ్గిందని అన్నారు. పౌరులు, భద్రతా దళాలు మరణాల సంఖ్య 2010లో 1,005గా ఉంటే.. 2024కి 150కి తగ్గింది. అంటే 85 శాతం తగ్గుదల ఉంది అని ఆయన అన్నారు. కాగా, నక్సల్ హింస కేసులు 2023లో 485, 2022 : 413, 2021 : 361, 2020 : 470, 2010 : 501 నమోదయ్యాయి.

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమంటే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లాడిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుంటే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడం లేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

### మాజీ సర్పంచ్ హత్య కేసులో నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

సత్యానారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో నిర్లక్ష్యం వహించిన తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్ ను బదిలీ చేయగా ఎస్ఐకి మెమో జారీ చేశారు. సూర్యాపేట ఇన్ చార్జ్ డీఎస్పీగా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. మార్చి 17 న సూర్యాపేట జిల్లాలో మాజీ సర్పంచ్ మెన్నె చక్రయ్యను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. నూతనకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెన్నె చక్రయ్య మార్చి 21న ఉదయం పొలం వద్దకు వెళ్లాడు. అక్కడ పని ముగించుకొని తిరిగి వస్తూ గ్రామ శివారులోని ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకోగానే గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డ చక్రయ్య కేకలు వేయడంతో చుట్టుపక్కల రైతులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనాస్థలానికి చేరుకొని చక్రయ్యను సూర్యాపేట హాస్పిటల్‌కు తరలించగా ట్రీ-ట్‌మెంట్ తీసుకుంటూ చనిపోయాడు.మాజీ సర్పంచ్ చక్రయ్యగౌడ్ హత్య కేసును త్వరలో ఛేదిస్తామని, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని మల్టీజోన్ -2 ఐజీ సత్యనారాయణ హెచ్చరించారు. నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో హత్యకు గురైన మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య కుటు-ంబ సభ్యులను ఎస్పీ నరసింహాతో కలిసి ఐజీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ హత్యలో సొంత బంధువుల హస్తం ఉన్నట్లు- గుర్తించామని, సొంత అల్లుళ్లే ప్రాధాన పాత్ర పోషించారని తెలిపారు. ఇంకా విచారణ కొనసాగుతుందని, ఏ ఒక్కరిని వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఇప్పటికే 9 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నామని వెల్లడించారు.

# ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం

మొదటిపేజీ తరువాయి..

చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మీ.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి.

మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు.మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం సుప్రీంకోర్టులో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా మాట్లాడుతారని ప్రతిపక్ష బీఆర్ఎస్, ఎంఐఎం సభలో ఆందోళనకు దిగాయి. స్పీకర్ పోడియం ఎదుట బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. కోర్టు పరిధిలో ఉన్న ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై సీఎం సభలో ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. వెంటనే కలగజేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపక్షాల నిరసనలను తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి కోర్టు తీర్పు గురించి మాట్లాడలేదని.. కేవలం ఫిరాయింపుల విషయంలో గతంలో మాదిరిగానే వ్యవహరిస్తామని అన్నారని వివరణ ఇచ్చారు. సీఎం మాట్లాడిన దాంట్లో తప్పేమి లేదని.. ఉప ఎన్నికలు వస్తాయని బయట బీఆర్ఎస్ నాయకులు చేస్తోన్న బెదిరింపుల గురించి మాత్రమే మాట్లారని శ్రీధర్ బాబు స్పష్టత ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్లో కూడా ఇలాంటి అంశంపై చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. జ్యుడిషియరిని విమర్శించే హక్కు పార్లమెంట్‌లో కూడా ఉంటుందని అన్నారు. మంత్రుల వివరణతో సంతృప్తి చెందని బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు నిరసన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అంతకుముందు సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. ప్రతిరోజు ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తున్నారు. 2014 నుంచి 2024 వరకు రాష్ట్రంలో ఎలాంటి సంప్రదాయం ఉందో అదే సంప్రదాయాన్ని మేం ఫాలో అవుతున్నాం అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ మంత్రి పదవులు ఇచ్చింది. మేం ఎలాంటి పదవులు ఇవ్వడం లేదు. వాళ్ల అడుగుజాడల్లో మేం నడవడం లేదు. ప్రతి రోజు ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తున్నారు. ఫిరాయింపుల అంశం కోర్టు పరిధిలో ఉంది. తెలంగాణలో ఎలాంటి ఉప ఎన్నికలు రావు. ఎమ్మెల్యేలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు.. అభివృద్ధిపైనే ఉందని అన్నారు. ఉపఎన్నికలు రావని ఖరాఖండిగా ప్రకటించిన సీఎం, అసెంబ్లీ సభ్యులు ఎవరూ ఈ విషయంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఉపఎన్నికలపై ఊహాగానాలు చేస్తున్నవారికి సమాధానం ఇస్తూ, ఇలాంటి అంశాలపై కాకుండా ప్రజా సమస్యలపై దృష్టిపెట్టడం మేలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇతర పార్టీ నేతలు తమ పార్టీలోకి వచ్చినా, మళ్లీ వెనక్కి వెళ్లినా, వాటితో సంబంధం లేకుండా ఉపఎన్నికలు జరిగే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ అభివృద్ధి తన ప్రాధాన్యత అని స్పష్టం చేసిన సీఎం, ఉపఎన్నికల గురించి చర్చించేందుకు తన సమయం వృథా చేసుకోవడం లేదు అని చెప్పారు. ఈ అంశం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున, తీర్పు వచ్చిన తర్వాత తాము దానిని స్వీకరిస్తామని చెప్పారు. ఇక, బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరడం, ఆ వ్యవహారం హైకోర్ట్, సుప్రీంకోర్టుకు వెళ్లడం, త్వరలో కోర్టు తీర్పు రాబోతుందన్న వార్తలతో తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

## ఓసి కార్మికులతో సమానంగా సిహెచ్పి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలి



**రామకృష్ణాపూర్, మార్చి25 (ప్రజాజ్యోతి) :** వేసవికాలంలో ఎండలు ముదురుతున్న దృష్ట్యా రామకృష్ణాపూర్ సిహెచ్పీలో లో పనిచేస్తున్న కార్మికులకు వేసవి ఉపశమన చర్యల నేపథ్యంలో మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని, దుమ్ము నివారణ చర్యల్లో భాగంగా డస్ట్ మాస్కులు ఇవ్వాలని, డిసెంబర్ నాటికి పెండింగ్లో ఉన్న ప్రమోషన్లను భర్తీ చేయాలని, ఖాళీలతో సంబంధం లేకుండా షాంప్లింగ్ మజ్దూర్ ప్రమోషన్లు ఇచ్చేటప్పుడు శాంపిల్ అసిస్టెంట్ క్యాట్-2 ఇచ్చేలా క్యాడర్ స్కీమును సవరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎస్.ఈ చంద్రమౌళి కి వినతి పత్రం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ లోని సి.హెచ్.పి లవద్ద పనిచేస్తున్న కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు ఇచ్చే యాజమాన్యం ఏరియా సి.హెచ్.పి. లలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రం ఇవ్వడంలో వివక్ష చూపుతున్నారని, గుర్తింపు సంఘం తమ వంతు బాధ్యతగా ఓసి కార్మికులతో సమానంగా సి.హెచ్. పి. కార్మికులకు ఇప్పించాలని, అవుట్ డోర్లో పని చేసే సివిల్, వర్క్ షాప్, సెక్యూరిటీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు ఇప్పించాలని, గుర్తింపు సంఘం అలసత్వం వల్లనే సెప్టెంబర్లో ఇవ్వగా మిగిలిన ప్రమోషన్లను మార్చిలో ఇవ్వకుండా ఆలస్యం జరుగుతుందని వెంటనే పై డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ ఆయిందాల. శ్రీనివాస్, బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటస్వామి, అల్లి.రాజేందర్లు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి యావజీవ కారాగార శిక్ష, రూ 1000/- జరిమానా

- 18 మంది సాక్షుల విచారణ
- శిక్ష విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు
- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 26, (ప్రజా జ్యోతి) :** ప్రతి రోజు నేరం చేసే వారికి ఖచ్చితంగా శిక్ష పడుతుందనే నమ్మకం న్యాయస్థానం ద్వారా లభిస్తుందని, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. తప్పు చేసి న వారు ఎంతటి వారైనాచట్టం దృష్టి నుండి తప్పించు కోలేర ని తెలిపారు. గత 2022 సంవ త్సరం ఆగస్టు 21వ తారీఖున సాయంత్రం ఐదు గంటల 15 నిమిషాలకు రాంపూర్ (టి) జైనథ్ మండలానికి చెందిన నేరస్తుడు కొడిమెల ప్రభాకర్ %రీ/ళి% జంగయ్య అనే వ్యక్తి పాత కక్షలు మనసులో ఉంచుకొని ఉట్ల రమేష్ %రీ/ళి% ఆనందరావు అనే వ్యక్తిని స్థానిక బుద్ధ విహా ర లో విచక్షణారహితంగా కుట్ర పూరితంగా కత్తితో పొడిచి, కొ ట్టి చంపేసినాడు. ఈ సంఘట నపై జైనథ్ పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై బి పెర్సిస్ కేసు నమోదు చేయగా, అప్పటి జై నథ్ సిఐ కే. నరేష్ కుమార్ సా క్షులను విచారించి నేరస్తుని పై చార్జిషీటు దాఖలు చేయగా,ఈ కేసు ను విచారణ జరపగా కో ర్టులైజర్ అధికారి ఎం గంగా సింగ్, కోర్టు డ్యూటీ అధికారి ఎంఏ జమీర్ 18 మంది సాక్షు లను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసి క్యూటర్ మేకల మధుకర్ విచా రించి నిందితునిపై నేరం రుజు వు చేయగా జిల్లా ప్రధాన న్యా య మూర్తి కె ప్రభాకర్ రావు నిందితుని కి యావజ్జీవ కారా గార శిక్ష తోపాటు వెయ్యి రూ పాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసు లో నేరస్తునికి శిక్ష పడడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కో ర్టు డ్యూటీ అధికారిని, కోర్టు లైసెన్ అదికారిని, పిపిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ ప్రత్యేకంగా అభినందించా రు.


## 5వ షెడ్యూల్ గ్రామాలు ప్రకటించాలి

- పార్లమెంట్లో ప్రస్తావించిన ఎంపీ నగేష్




**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 26, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఏజెన్సీ ఐదవ షెడ్యూల్ లో ఉన్న గ్రా మాలను ప్రభుత్వం ప్రకటించా లని, ముందుగా ఐదవ షెడ్యూ ల్ ప్రాంత గిరిజనులు, గిరిజనే తరుల ప్రజలతో ప్రత్యేక సమా వేశాలు ఏర్పాటు చేయాలని ఆదిలాబాద్ పార్లమెంటు స భ్యుడు గోడం నగేష్ కోరారు. ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ బుదవా రం లోకసభలో మాట్లాడుతూ ప్రస్తుతం రాజ్యంగంలోని 5వ షెడ్యూల్ జాబితా గ్రామాలను అనుకొని ఉన్న - 50% కంటే ఎక్కువ శాతం గిరిజనులు ని వసిస్తున్న గ్రామాలను రాజ్యం గం లోని 5వ షెడ్యూల్ గ్రామా లుగా ప్రకటించాలని అన్నారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో ఉన్నప్పుడు పలుమా ర్లు పార్లమెంట్ సమావేశాలు లో ప్రాస్తావునకు వచ్చినప్పటి కీ ఆ సమస్యను పెండింగ్ లో ఉంచారని దానిని మళ్లీ ఏ మా త్రం పార్లమెంట్ లో ప్రస్తావించ లేదని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత తెలంగాణ కూడ 50% కంటే ఎ క్కువ శాతం గిరిజనులు నివ సిస్తున్న గ్రామాలను 5వ షె డ్యూల్ గ్రామాలుగా ప్రకటించా లని, అందుకు కేంద్ర ప్రభుతాని కి ఆదేశాలు ఇవ్వాలని లోక్ సభ స్పీకర్ నువిన్నవించినారు. కేంద్ర ప్రభుత్వం త్వరగా నిర్ణ యం తీసుకోవాలని అన్నారు. దీనివల్ల రెండు రాష్ట్రాల గిరిజ నులకు లాభం జరుగుతుందని అన్నారు.

## చందా (టి)లో నిర్మిస్తున్న మహాలక్ష్మీ, రేణుక ఎల్లమ్మ ఆలయాలన్ని సందర్శించిన బోరం చు శ్రీకాంత్ రెడ్డి







**ఆదిలాబాద్ టౌన్ మార్చి 26,( ప్రజా జ్యోతి) :** ఎన్నో ఏళ్ళ చరిత్ర కలిగిన చందా (టి) గ్రామంలోని మహాల క్ష్మీ ఆలయం పునర్నిర్మాణంచే సుకోవడంతో ఈ ప్రాంతం ఆధ్యాత్మికముగా, సాంస్కృతిక కేంద్రంగా మారే అవకాశం ఉం దని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గ్రా మ స్థులు, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు బుధవారం చాందా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆల యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలో ఎల్లమ్మ కళాకారులచే నిర్మిస్తున్న మరో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆల యాన్ని సందర్శించడం జరిగిం ది. ఎల్లమ్మ ఆట కళాకారులూ ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తు న్న రెండు ఆలయాలకు గానూ ఏవైనా సమస్యలు ఉంటె వా టిని తీర్చేందుకు ప్రభుత్వం దృ ష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇ చ్చారు. ఈ కార్యక్రమంలో మా వల మండల అధ్యక్షులు ధర్మ పురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపిపి అట్ల గోవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు ఎస్.వినో ద్, పోచురామ్, దేవన్న, రాజ న్న, ప్రభాకర్, ఆరె.రామ కిష్టు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, ఎల్లమ్మ, మహాలక్ష్మి ఆలయక మిటీ సభ్యులు పాల్గొన్నారు

## బెల్లంపల్లి కల్వరి చర్చిలో మెగా రక్తదాన శిబిరం

ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్ల సేవా కార్యక్రమాలను ప్రశంసించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్








**బెల్లంపల్లి, మార్చి 26(ప్రజాజ్యోతి) :** ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఆశావహంగా నిలిచేది రక్తదానం అని ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్లు అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలకు మేలు చేస్తూనే గుడ్ ఫ్రైడే సందర్భంగా ఈ ఏడాది కూడామెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రశంసించారు. బుధవారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని కల్వరి మినిస్ట్రీస్ చర్చిలో ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించి, ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో రక్తం దొరకక తలసేమియా, సికిల్ సెల్ రోగులతో పాటు అనేక మంది ప్రాణాపాయ స్థితిలో ఉంటారని తెలిపారు. అలాంటి వేళలో ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్లు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. 2016 నుంచి అనేక సార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించిన ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్లు, బెల్లంపల్లి ప్రాంతంలో రక్తహీనతతో బాధపడుతున్న తలసీమియా, సికిల్ సెల్ రోగులకు ప్రాణదాతలుగా నిలిచారని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీనికి అందరూ సహకరించాలని కోరారు.

**ఆసుపత్రి, నిత్య అన్నదానం ఏర్పాటు చేస్తాం :** పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో హాస్పిటల్ ఏర్పాటు చేస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సిస్టర్ షారోన్ తెలిపారు. అంతేకాకుండా పేదల ఆకలి తీర్చేందుకు నిత్య అన్నదాన కార్యక్రమం కూడా ప్రారంభిస్తామన్నారు. గత 20 సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య శిబిరాలు, నిత్య అన్నదానం, విద్యార్థులకు అవసరమైన వస్తువుల పంపిణీ, బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తూ వచ్చామని తెలిపారు. ఇప్పటివరకు వందలాది యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశామని వివరించారు. బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 83 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో పి. హరికృష్ణ, ఏసీపీ ఏ. రవికుమార్, మాజీ జెడ్పీటీసీ కార్కూరి రాంచందర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముత్తినేని రవికుమార్, రెడ్ క్రాస్ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్, పెద్ద సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుని పోరాటం

ప్రజల సమస్యల కోసం పోరాడే వ్యక్తి, చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాడు







**ప్రజాజ్యోతి మార్చి 26 (చెన్నూర్) :** ముత్యాల రవి కుమార్ గౌడ్ చిన్నప్పటి నుంచే ప్రజల సమస్యలపై అవగాహన కలిగి, న్యాయమైన పోరాటాలను సమర్థించే వ్యక్తిగా పెరిగాడు. అతని తండ్రి ఒక సాధారణ గీత కార్మికుడు, తల్లి గృహిణి. రవి చిన్నతనం నుంచే గ్రామ ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూశాడు. రైతుల బాధలు, నిరుపేదల ఆకలి, ప్రభుత్వ ఉద్యోగుల నిర్లక్ష్యము కాలేజీ రోజుల్లోనే రవి సామాజిక సేవలో ప్రవేశించాడు. విద్యార్థి నాయకుడిగా, అనేక సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వ అధికారులను ప్రశ్నించేవాడు. ఎవరి రాజకీయ మద్దతూ లేకుండా, ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయంగా పెట్టుకున్నాడు. ఒక్కోసారి, అతని ధైర్యం అధికారులకు నచ్చేది కాదు. పేదలకు రావాల్సిన రేషన్ సరఫరా లేని సందర్భంలో, మున్సిపల్ ఆఫీస్ తహసీల్దార్ ఆఫీస్ లో ప్రజల సమస్య పై అధికారుల తీరును ప్రశ్నించడంతో, అతనిపై తప్పుడు కేసులు పెట్టిన వెనక్కి తగ్గలేదు. ప్రజల కోసం తన పోరాటం కొనసాగిస్తూ అనేక పోలీస్ కేసులు, పెట్టి భయపెట్టే ప్రయత్నాలు చేసిన అతని ధైర్యం తగ్గలేదు. ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలోనే అతని ధైర్యణ్ణి మెచ్చుకోవచ్చు ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సరఫరా సరిగ్గా లేవు అని విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి ఆసుపత్రిలో సదుపాయాలు మెరుగుపరిచే వరకు తన వంతు గా పోరాడతానని అన్నారు స్థానిక మీడియా కూడా అతని నిబద్ధతను గుర్తించి, వార్తలు ప్రచురించాయి. ఫలితంగా, ప్రభుత్వం ఆసుపత్రికి కొత్త డాక్టర్లు, మెరుగైన సదుపాయాలు కల్పించాల్సి వచ్చిందని కాలక్రమేణా, రవి ప్రజల మనస్సుల్లో నిలిచిపోయాడు. ఈ రోజు, ముత్యాల రవి కుమార్ గౌడ్ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ, అవసరమైన చోట ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, నిజమైన ప్రజాసేవకుడిగా నిలిచాడు. అతనిని చూసి, యువత కూడా సామాజిక సేవలో ముందుకు వస్తున్నారు. నిజమైన నాయకుడు అంటే ఇలా ఉండాలని ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారు. నాయకత్వం అధికారం కోసం కాదు, ప్రజల సేవ కోసం అన్న సిద్ధాంతంతో నిలిచిన ముత్యాల రవి స్ఫూర్తిదాయకం.

## జనహిత అన్నపూర్ణ 325వ సారి అన్నదాన కార్యక్రమం







జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదానం

**బెల్లంపల్లి, మార్చి 26(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం బుధవారం రోజున 325 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 325 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం లో భాగంగా జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత శుభం టెక్స్ టైల్స్ %ఇ% ఫాషన్స్, బెల్లంపల్లి యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాట సారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత శుభం గోపి జనహిత సేవా సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు నరేందుల రామకృష్ణ, నిచ్చకోల గురుస్వామి పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 26, (ప్రజా జ్యోతి) :** పవిత్ర రంజాన్ మాసంలో ఉప వాస దీక్షలో ఉండే ముస్లిం సో దరుల కోసం ఏర్పాటు చేసే ఇ ఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని తె లంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బో రంచు శ్రీ కాంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పుత్లి బౌలి లోని ఉర్దూభవన్ లో బుధవారం కాంగ్రెస్ నాయకులు సమ్ము, రహీం, అఫ్సర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఉప వాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడి పిం చారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ శాంతిని, సో దరభావాన్ని సూచించే రం జాన్ మాస విశిష్టతను కొని యాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషు లంతా సోదర భావంతో ఉండాల న్నారు. ఈ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు ముబారక్, ముర్తుజా, నాయకులు ఇర్ఫాన్, ఫిరోజ్, వాసిం, రంజాని, కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు వాసీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లును పరిశీలించిన తాసిల్దార్...



**బెజ్జూర్ మార్చి26(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నమూనాను తాసిల్దార్ భువనేశ్వర్ బుధవారం పరిశీలించారు. గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. డిప్యూటీ తాసిల్దార్ భీమ్లా నాయక్ పాల్గొన్నారు.

## షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు..



**మందమర్రి, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** మందమర్రి పట్టణంలోని శివాని పాఠశాలలో బుధవారం విద్యార్థులకి షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులకు, మహిళలకు రక్షణ కల్పించడం షి టీం కర్తవ్యం అని అన్నారు. విద్యార్థులు, మహిళకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. చరవాణి ద్వారా అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తులతో సంభాషణలు, వ్యక్తిగత వివరాలు తెలుపడం వల్ల జరుగుతున్న ఘటనలను వివరించారు. సైబర్ నేరాలు, మోసాల పట్ల అవగహన కల్పించారు. ఆకతాయిలు లేక ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు. అత్యవసర సమయంలో డయల్ 100కి ఫిర్యాదు చేయాలన్నారు, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు మహిళా కానిస్టేబుల్ జ్యోతి, శ్రీలత, పాఠశాల ఇంచార్జ్ రవీందర్, ఉపాధ్యాయులు, కళాభారతి, ప్రియాంక, మల్లేశం, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన మాజీ సింగరేణి కార్మికుడు




**మందమర్రి, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** మందమర్రి వారం రోజుల పాటు గోవాలో జరిగిన జాతీయ వెటరన్ బ్యాడ్మింటన్ పోటీలలో మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన పల్లెం రాజలింగు మాజీ సింగరేణి కార్మికుడు పాల్గొని కాంస్య పతకం సాధించారు. డెబ్బై ఐదు సంవత్సరాల విభాగం డబుల్స్ పోటీలో విజేతగా నిలిచి కాంస్య పతకం అందుకున్నారు. జాతీయ స్థాయిలో గెలుపొందిన పల్లెం రాజాలింగు వచ్చే నెల థాయిలాండ్ లో జరుగనున్న అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పల్లెం రాజలింగు మాట్లాడుతూ గతంలో రెండుసార్లు తను అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యారని 75ఏళ్ల వయస్సులో ఆదే అవకాశం సత్తా ఉన్న ఆర్థిక స్థోమత లేక వెళ్ళకపోయినట్లు తెలిపారు.

## బకాయిలు చెల్లిస్తే వడ్డీ మాఫీ..

**మందమర్రి, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** మందమర్రి ఇంటి పన్ను బకాయిలు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని మందమర్రి పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. గత సంవత్సరం మార్చి 2024 వరకు పెండింగ్ లో ఉన్నా ఆస్తి పన్ను బకాయిలను 2024-25 ఆర్థిక సంవత్సరపు ఆస్తి పన్నుతో కలిసి ఒకే సారి వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా చెల్లించే వారికి బకాయిల వడ్డీ పైనా 90% వడ్డీ మాఫీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇంతకు ముందు వడ్డీతో కలిపి పూర్తిగా చెల్లించిన వారికి వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్నులో సర్దుబాటు చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రజలు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా ఆస్తి పన్ను బకాయిలు చెల్లించి 90% వడ్డీ మాఫీ పొందాలని కోరారు.

## తండ్రిపై పోక్సో కేసు..




**మందమర్రి, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** మందమర్రి కూతురు పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తండ్రి పై పొక్సో కేసు నమోదైన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు యాపల్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ అకుదారి సతీష్ తన కుమార్తె పట్ల మంగళవారం రాత్రి అసభ్యంగా ప్రవర్తించాడని అడ్డుకునేందుకు ప్రయత్నించిన తల్లిని గాయపరిచినట్లు తెలిపారు. బాధితురాలి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి నిందితుడిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## కేయూ డిగ్రీ పరీక్షల ఫీజు ఏప్రిల్ 2 వరకు పొడగింపు

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి, మార్చి 26(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఏప్రిల్ రెండవ తేదీ వరకు పరీక్ష ఫీజు గడువు విశ్వవిద్యాలయం పెంచడం జరిగింది కాబట్టి పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, ఎగ్జామినేషన్ బ్రాంచ్ కోఆర్డినేటర్ మహమ్మద్ రఫీక్ తెలిపారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ చదువుతున్న రెండవ, నాలుగవ, ఆరవ, సెమిస్టర్ విద్యార్థులు ఈ మేరకు నిర్ణయించిన ఫీజులు మీసేవ ద్వారా గాని, ఇంటర్నెట్ సెంటర్ ద్వారా గాని ఆన్లైన్ లో 'ఆక్టోపాడ్' ద్వారా చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు, ఏప్రిల్ లో జరగనున్న రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ పరీక్షల నిమిత్తం కాకతీయ విశ్వవిద్యాలయం ఈ అవకాశాన్ని కల్పించిందని వివరించారు. ఇతర వివరాలకు కళాశాల ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో కోఆర్డినేటర్ రఫీక్ గారిని ఈ ఫోన్ నెంబర్ 7013530814, 9959269975లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.

# కొనసాగుతున్న కందూరు జాతర



**అడ్డాకుల. మార్చి 26 (ప్రజా జ్యోతి)** దక్షిణ కాశీగా పేరుగాంచిన కందూరు రామలింగేశ్వర స్వామి జాతర కొనసాగుతుంది. బుధవారం రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణం, కోనేరు చుట్టూ ఉన్న కల్ప వృక్షాలకు భక్తులు ముడుపులు కట్టి పూజలు నిర్వహించారు. గత వారం రోజుల నుండి ఉగాది పండుగ పర్వదినం వరకు భక్తులకు ఉచిత అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుండి వచ్చే భక్తులకు జాతరలో ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈ.ఓ రాజేశ్వర్ శర్మ తెలిపారు. జాతరలో అమ్ముతున్న పేదవాడి ఫ్రిజ్ (మట్టి కుండలు) లను భక్తులు కొనుగోలు చేసి తమ ఇండ్లకు తీసుకువెళ్లారు. చిన్నారులు బొమ్మల కొనుగోలుకు ఆసక్తి చూపారు. కందూరు జాతరలో ఎంతో రుచిగా ఉండే కాల్చిన మటన్ ముక్కలను జనం ఎగబడి కొన్నారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో చెట్ల క్రింద, దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేకుల షెడ్ల కింద భక్తులు సేద తీరారు. వచ్చే నెలలో ఉన్న శ్రీరామనవమి పండుగ వరకు కందూరు జాతర కొనసాగుతుంది.

## ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన

### మాజీ మంత్రి, గద్వాల్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాసు హనుమంతు నాయుడు

- రైతు బంధు, బోనస్ ఇవ్వకుండా మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ
- రైతులకు నీళ్లు ఇవ్వకపోవడంతో కండ్ల ముందే పచ్చని పంటలు ఎండిపోతున్నాయంటూ తమ గోడు వెళ్లబోసుకున్న రైతులు







**గద్వాల( ప్రజాజ్యోతి)** జోగులాంబ గద్వాల జిల్లా నెట్టంపాడు ప్రాజెక్టు పరిధిలోని కేటీ దొడ్డి మండలంలోని వెంకటాపురం, కొండాపురం, ఉమ్మిత్యాల, గువ్వలదిన్నె గ్రామాలలోని నీళ్లు అందక ఎండిన పంట పొలాలను పరిశీలించిన మాజీమంత్రి నిరంజన్ రెడ్డి, గద్వాల జిల్లా బి ఆర్ఎస్ పార్టీ నాయకుడు హనుమంతు నాయుడు పంట పొలాలను పరిశీలించిన అనంతరం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ కాంగ్రెసోళ్లను నమ్మి ఓట్లు వేసినందుకు రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ మాజీ మంత్రి,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు మరియు రైతులు మాజీ మంత్రితో మొర పెట్టుకోవడం జరిగింది,ఈ కార్యక్రమం లో జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కురువ పల్లయ్య,నాగర దొడ్డి వెంకట్రాములు,విష్ణువర్ధన్ రెడ్డి,మోనేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల విధుల్లో ఉదాసీనంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

- విద్యా సంచాలకులు విజయ లక్ష్మీ



**నాగర్ కర్నూల్, మార్చి 26 ప్రజా జ్యోతి** పరీక్షల విధుల్లో ఉదాహసి రంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రాంతీయ విధ్య సంచాలకులు విజయలక్ష్మి అన్నారు.బుధవారం జిల్లా లోని 60 పరీక్ష కేంద్రాల అధికారులతో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకొంటామని అన్నారు.అనంతరం డి ఈ ఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 20 మండలాలు 60 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసిన జరిగిందని ఇందులో మొత్తం 10,560 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కావాల్సి ఉండగా 10,535 మంది విద్యార్థులు హాజరయ్యారని 25 మంది విద్యార్థులు నేటి గణిత పరీక్షకు గైర్ హాజరయ్యారని తెలిపారు. పరీక్షల ప్రతి రోజు నిర్వహించే విధంగానే ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించగా మొత్తం 99.76 శాతం మంది పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రాలను ప్రభుత్వ పరీక్షా విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాజేష్ తో పాటు నాలుగు ఫ్లయింగ్ కార్డ్స్ జిల్లాలో మొత్తం 33 పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనఖీ నిర్వహించారని,పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసామన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి26:**నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ లో 20.04.2025 నుంచి 26.04.2025 వరకు జరగబోయే సార్వత్రిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎనిమిది సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ ఎస్ సి కి సంబంధించి మూడు సెంటర్లలో 600 మంది విద్యార్థులు,అలాగే ఇంటర్మీడియట్ ఐదు సెంటర్లలో 990 విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు.ఆయా పరీక్షల పూర్తి ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు.అధికారులు అందరూ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ... పరీక్షలలో సెంటర్ల దగ్గర పూర్తి స్థాయి బందోబస్తు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో లైన్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులు, డి ఎస్ పి నల్లపు లింగయ్య ,జిల్లా విద్యాశాఖ టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,డి ఎం హెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి, డి ఐ ఒ సుదర్శన్ రావు, పోస్ట్ ఆఫీస్ సూపర్ఇండెంట్ , డి పి ఓ అధికారి కృష్ణయ్య పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్



**గద్వాల (ప్రజాజ్యోతి) మార్చ్ 26:** జోగులాంబ గద్వాల జిల్లా వాసి బుధవారం రోజు ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ ఎస్ యూ ఐ గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ.. గద్వాల జిల్లాలో ఉన్నటువంటి సమస్యలు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నటరాజన్ కు వివరించడం జరిగిందిగద్వాల జిల్లాలో ఉన్నటువంటి సమస్యలు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నటరాజన్ కు వివరించడం జరిగింది. గద్వాల విషయాలపై అనుకూలంగా స్పందించిన మీనాక్షి నటరాజన్ గద్వాల జిల్లాలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా చేపడుతానని తెలిపింది.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- మాజీ ఎంపీటీసీ జి బలరాం రెడ్డి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 26 (ప్రజా జ్యోతి):** కృష్ణానది పరివాహక ప్రాంతమైన మఖ్తల్ నియోజకవర్గంలో రబీ సీజన్ కు సంబంధించిన వరి పంట కోతలు ఇప్పటికే విరివిగా కొనసాగుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు రైతుల నుండి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుత రబీ సీజన్లో మక్తల్ నియోజకవర్గంలోని మఖ్తల్, కృష్ణ, మాగనూరు, నర్వ, అమరచింత, ఆత్మకూరు మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేయడం జరిగిందన్నారు. వేసుకున్నటువంటి వరి పంటకు ఒకపక్క నీరందకపోవడంతో రైతులు ఏమి చేయలేని పరిస్థితిలో సాగుకు నీరు అందక ఎండిపోయినటువంటి వరి పంటను వదిలేసి మిగతా పంటను కోసుకొని అమ్ముకుంటే పెట్టినటువంటి పెట్టుబడిన మిగులుతుందని కోతలు ప్రారంభించారు. వరి కోతలు ప్రారంభమైనప్పటికీ ఒకపక్క సాగుకు నీరందక మరోపక్క ధాన్యం కొనేవారు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. గత ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు వరి ధాన్యం కొనుగోలుకు బోనస్ అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత వానకాలం సీజన్లో పంట కొనుగోలు చేసినప్పటికీ ఇప్పటివరకు రైతులకు బోనస్ డబ్బులు అందజేయలేదని ఆయన అన్నారు. తక్షణమే బోనస్ కు సంబంధించిన నగదును రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మఖ్తల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

- కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశం
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 26 (ప్రజా జ్యోతి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మఖ్తల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాయకుడు కంకణబద్ధులై పని చేయాలని సీనియర్ నేతలు కట్టా సురేష్ కుమార్ గుప్తా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఏ.రవి కుమార్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మక్తల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని హస్తగతం చేసుకోవాలని, అందుకు తగినట్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, శ్రేణులు ఇప్పటినుంచి సంసిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనట్టుగా అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందేందుకు చర్యలు చేపడుతుందని అన్నారు. గత పదేళ్ళలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందాయని తెలిపారు. ప్రతి బూత్ లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి, పార్టీ బలోపేతం దిశగా కృషి చేసి, రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా సమిష్టి కృషి చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించడం జరిగింది. ఇట్టి మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సీనియర్ నేతలు కట్టా సురేష్ కుమార్ గుప్తా,మండల అధ్యక్షులు గణేష్ కుమార్, బి.చంద్రకాంత్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూల్యాంకన కోడింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

- జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్, (టౌన్ )మార్చి 26 ప్రజా జ్యోతి** పదవ తరగతి జవాబు పత్రాలు అమూల్యాంకన కోడింగ్ ప్రక్రియను అత్యంత పక్కద్బందీగా నిర్వహించి,ప్రతి జవాబు పత్రాన్ని జాగ్రత్తగా కోడింగ్ నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి జిల్లాకు చేరిన పదో తరగతి జాబు పత్రాలను ఈనెల 27వ తేదీ నుండి కోడింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు కోడింగ్ అధికారులు,సహాయ కోడింగ్ అధికారులకు ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ. మూల్యాంకన ప్రారంభించే కన్నా ముందు నిర్వహించే కోడింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా సజావుగా నిర్వహించాలని జవాబు పత్రాలపై ఉన్న ఓఎంఆర్ షీట్స్ పై విద్యార్థి వివరాలను తీసివేసి కోడింగ్ చేసి మూల్యాంకనం అనంతరం ఆ విద్యార్థి వివరాలను జవాబు పత్రాలపై ఉంచే ప్రక్రియనే అత్యంత కీలకమైందని అన్నారు. ఎలాంటి పొరపాటులకు తావివ్వకుండా కోడింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో ఏసీ రాజశేఖర్ రావు, చీఫ్ కోడింగ్ అధికారులు కురుమయ్య, యాదగిరి, సహాయ కోడింగ్ అధికారులు లతా, నాగరాజ్, కృష్ణ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,వెంకటయ్య,పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలి: జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు





**గద్వాల మార్చి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన కార్యకలాపాలను పరిశీలించి, పనుల పురోగతిపై కీలక సూచనలు అందించారు. అనంతరం గ్రామంలోని కోళ్ల షెడ్,పశువుల షెడ్, పరిశీలించి, నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. కోళ్ల షెడ్, పశువుల షెడ్ వంటి ప్రాజెక్టులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలుకలిగించే విధంగా రూపొందించాలనీ, రైతులకు, కూలీలకు దీని ద్వారా మరింత ఆదాయం పెరుగుతుందని తెలిపారు.తదుపరి గోనుపాడు గ్రామాన్ని సందర్శించి,అక్కడ చేపట్టిన ల్యాండ్ డెవలప్మెంట్ పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడి వారి పనిపద్ధతులు, వేతన చెల్లింపుల గురించి తెలుసుకున్నారు. పనులు లక్ష్యానికి అనుగుణంగా పనులను పూర్తి చేయాలని, మస్టర్ జనరేషన్ కచ్చితంగా పాటించాలని ఏపీవో కు ఆదేశించారు.ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డును పరిశీలించి,తడి పొడి చెత్త వ్యర్థాలను వేర్వేరుగా విభజించి శాస్త్రీయంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహానుభావులు కలలుగన్న బాటలో మనం నడవాలి

- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం
- డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ వల్లనే భారత దేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నాం
- రాజ్యాంగంను కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడు పై ఉంది
- రాజ్యాంగం వలనే మనము భారతదేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నాం
- ప్రతి తాలూకా ప్రతి మండలం ప్రతి గ్రామంలో గల్లి గల్లిలో రాజ్యాంగం గురించి తెలపాలి
- రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి పార్టీ కుట్ర చేస్తుంది
- అడుగడుగున బిజెపి పార్టీ నాయకులను అడ్డుకోవాలి
- రాజ్యాంగం వలనే అధికారంలో ఉన్నాం అనేది మరిచిన బిజెపి పార్టీ నాయకులు
- బిజెపి ప్రభుత్వం హిందీని భారతీయ భాష చేయాలని కుట్ర పన్ను తుంది





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 26:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచ్పల్లి సాగర్ ఫంక్షన్ హాల్ లో జై బాపు,జై భీమ్ జై సమిదాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ మరియు తెలంగాణ సాంస్కృతిక శాఖ ఛైర్మెన్ వెన్నెల గద్దర్ మరియు రాష్ట్ర జోగులాంబ గద్వాల జిల్లా సమన్వయకర్త క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ.. బిజెపి పార్టీకి 400 సీట్లు వచ్చి ఉంటే భారత రాజ్యాంగాన్ని మార్చేవారు అయినప్పటికిని వారు ప్రయత్నం చేస్తూ ఉన్నారు కాబట్టి భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడు పై ఉంది. కాబట్టి గాంధీజీ మరియు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కలలుగన్న గ్రామ స్వరాజ్యం రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.మహాత్మ గాంధి చూపిన మార్గంలో నడుస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుతూ దేశ ప్రజలను మభ్య పెడుతూ మనువాద సిద్ధాంతాన్ని ప్రజల పైన రుద్దుతున్న భారతీయ జనతా పార్టీని ఎండగడుతూ రాజ్యాంగ పరిరక్షణ పైన అవగాహన కల్పించే దిశగా గ్రామ గ్రామాన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.బీజేపీ ప్రభుత్వం హిందీని జాతీయ భాష చేయాలని కుట్ర పన్నుతున్నారు తెలుగు ప్రాంత ప్రజలకు అన్యాయం చేసే ఈ చర్యను అడుగడుగునా అడ్డుకోవాలని అన్నారు. రాజ్యాంగం యిచ్చిన హక్కుల ద్వారానే మనం ప్రశ్నించ గలుగుతున్నాం మన హక్కులను సాధించ గలుగుతున్నం కనుక రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ జిల్లా ఇన్చార్జి సరితతిరుపతయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్ మరియు అల్లంపూర్ తాలూకా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్వాల జిల్లా లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైద్య వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉన్నతమైన వృత్తి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి





**గద్వాల మార్చి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** బుధవారం జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ వైద్య కళాశాల లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులను ఉద్దేశించి వైద్య వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉన్నతమైన వృత్తి అని తెలియజేశారు.వైద్య విద్యార్థులు చెడు అలవాట్లకు,డ్రగ్స్ కు బానిస కాకుండా క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలియజేశారు.వైద్య విద్యార్థులు తమ లక్ష్యం సాధించుకునే దిశగా కష్టపడి చదవాలన్నారు.వైద్య విద్యార్థులు ఓర్పు,సహనం అలవర్చుకొని పేషంట్ల యెడల ప్రేమతో నడుచుకోవాలని,మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.వైద్య విద్యార్థులు సేవా దృక్పథం కల్గి జీవించాలని, కష్టపడి చదివి,తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.

# తొర్రూర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**తొర్రూరు, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** తొర్రూరు బార్ అసోసియేషన్ (న్యాయవాదుల సంఘం) నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అధ్యక్షునిగా అలినేని ముకుందరావు, జనరల్ సెక్రటరీగా మైలపాక అశోక్, ఉపాధ్యక్షుడిగా ఆర్కే ఘనపురం, జాయింట్ సెక్రటరీగా మిడతపల్లి ఎల్లేష్, ట్రెసరర్ గా నాగరాజు మాదగాని, స్పోర్ట్స్ ,కల్చరల్ సెక్రటరీగా పల్లవి, ఈసీ మెంబర్లుగా బాషిపంగు వెంకటేశ్వర్లు, జెల్లా భాస్కర్‌ల విజయ ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారులు బండపల్లి వెంకన్న, సైదులు తౌనుకునూరి ప్రకటించారు. తమ ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపిన నూతన కార్యవర్గం, న్యాయవాదుల విలువలు కాపాడుతూ, తమ సంక్షేమం, కక్షిదారుల సేవల కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# జీవితం జీవించడానికే.. ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత..

- ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు
- ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్
- సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్




**మరిపెడ, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** జీవితం జీవించడానికే,ఆత్మహత్యలకు పాల్పడవద్దని,కష్టాలు ఎదురై నప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు.బుధవారం మరిపెడ లో ఆత్మహత్యల నివారణ కమిటీ మరియు సైకాలజిస్ట్ ల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ సదస్సుల కరపత్రాలు, బ్రోచర్లను విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల,సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనేదారితెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలోమేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు.మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ అశోక్ గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, సూరత్ తెలంగాణ ఉద్యమకారుడు మచ్చ వీరన్న,భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తుల మనుగడకై పాటుపడాలి




**చిట్యాల( ప్రజా జ్యోతి) మార్చి 26 :** కులవృత్తుల మనుబడకై పాటుపడాలని నాయి బ్రాహ్మణులు మండల వ్యాప్తంగా బందును పాటించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని మంజూరు నగర్ లో కార్పొరేట్ సెలూన్ ఏర్పాటును నిలిపివేయాలని కులవృత్తుల మనుగడ కొనసాగాలని జిల్లా సంఘం పిలుపు మేరకు మండల వ్యాప్తంగా అన్ని సెలూన్ షాప్ లు బందు పాటించి మద్దతు తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణు లు మేడిపెల్లి శ్రీనివాస్ ,తూముల సంజీవ్ మాదాసు నాగరాజు దేవేందర్ తూముల శైలెందర్ రాజు కుమార్ మేడిపెల్లి రమేష్ మురహరి భాను చందర్ భూపతి సూత్రపు శివాజీ నాగవంశి భాస్కర్ ఓదెల రాజేష్ రాజు తిరుపతి సంతపురి మహేష్ రవితేజ కొమ్మురయ్య రాకేష్ మహేష్ రాములు తదితరు లు పాల్గొన్నారు

# ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన

– మంతిని సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్ బృందం

– రోగుల సౌకర్యాలు పరిశుభ్రతని అభినందించిన కార్యకల్ప బృందం




**వర్ధన్నపేట మార్చి 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ వైద్య శాఖ ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న కార్యకల్ప కార్యక్రమంలో భాగంగా బుధవారం వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్‌ని మంథిని సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ వారి సిబ్బందితో కలిసి ఏరియా హాస్పిటల్‌లోని వివిధ వార్డులని ఆపరేషన్ థియేటర్లోని క్యాజువాలిటీ ఓపిడి ల్యాబ్ తదితర వార్డులని స్వయంగా సందర్శించి పలువురు రోగులతో స్వయంగా ముచ్చటించి వారికి సకాలంలో అందిస్తున్న డైట్ వివరాలని, వైద్యులు సకాలంలో అందుబాటులో ఉంటున్నారా లేరా అని తెలుసుకుని, ఆనందాన్ని వ్యక్తపరిచారు. ప్రత్యేకంగా హాస్పిటల్ ని సుందరీకారంగా పరిశుభ్రంగా తీర్చిదిద్దిన శానిటైజేషన్ సిబ్బందిని,నర్సింగ్ సూపర్డెంట్ ఫ్లోరెన్స్ ని, అభినందించారు. రాష్ట్రంలో కార్యకల్ప కార్యక్రమం లో ఆసుపత్రి పరిశుభ్రత రోగులపై తీసుకునే శ్రద్ధ వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచే ఆ ఆసుపత్రిని సిబ్బందిని డాక్టర్లని ప్రోత్సాహకరంగా చేయుటకు నగదు బహుమతి (25, లక్షలు) మొదటి, ద్వితీయ తృతీయ బహుమతులు ఇచ్చే ప్రభుత్వ కార్యక్రమం ఉన్నందున బుధవారం అసిస్టెంట్ లో భాగంగా విచ్చేసిన మంథిని డాక్టర్ రాజశేఖర్ బృందం. ఏరియా హాస్పిటల్ ని సందర్శించి, డాక్టర్లని సిబ్బందిని ప్రత్యేకంగా వారి సేవలని,కొనియాడారు. రాబోయే అసిస్టెంట్ లో ఆసుపత్రి పేరు సిఫార్సు చేశారని తెలుపుటకు సంతోషించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ రామ్మూర్తి, ఆర్ ఎం ఓ. డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ భరత్, నర్సింగ్ సూపర్డెంట్ ఫ్లోరెన్స్, సిస్టర్ తిరుమల, సిస్టర్ మెరియం ఇతర డాక్టర్లు సానిటైజేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి కృతజ్ఞతలు..

**యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ శనిగరపు సాహూ**



**ఎల్కతుర్తి మార్చి 26 (ప్రజా జ్యోతి) :** హుస్నాబాద్ కి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తూ జీవో నెంబర్ 18 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఇందుకుగాను 44. 12 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ శనిగరపు సాహు అన్నారు, ఈ సందర్భంగా సాహు మాట్లాడుతూ. స్వరాష్ట్ర ఏర్పాటు నుంచి వ్యవసాయ రంగానికి నీరు, విద్య రంగాన్ని, అభివృద్ధిలో చేసిన దాఖలు లేవని అని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్య ,వైద్యము, ఉద్యోగం కల్పించాలనే లక్ష్యంతో నూతన ప్రభుత్వంగా ఏర్పడిన సంవత్సరాలలోపు 59000 ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు ప్రజలకు ఇచ్చినటువంటి ప్రతి హామీని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని పేర్కొన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ నియోజకవర్గ శాసనస భ్యులుగా గెలిచిన తర్వాత విద్యా సంస్థలు కోహెడలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఇప్పటికే శంకుస్థాపన చేయడమైందని అన్నారు భీమదేవరపల్లి మండలంలో నవోదయ స్కూల్ ప్రపోజల్‌లో ఉందని ఎల్కతుర్తి మండలంలో ట్రిపుల్ఐటీ అక్కన్నపేట, భీమదేవరపల్లి మండలంలో ఇండస్ట్రియల్ పార్క్ నెలకొల్పుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మంత్రి కోట నుండి సిసి రోడ్లు డ్రైనేజ్ నిర్మాణాలకు సంఘ భవనాలకు అభివృద్ధి లక్ష్యంగా నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు ఎల్కతుర్తి మండల కేంద్రంలో త్రిబుల్ఐటీ విద్య సంస్థ నెలకొల్పడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని మరియు ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు జరుగుతున్నప్పటికీ తదితర ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలకు ప్రపోజల్ లో ఉన్నాయని అన్నారు.

అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గానికి శాతవాహన యూనివర్సిటీ అనుబంధంతో ఇంజనీరింగ్ కళాశాల హుస్నాబాద్ నియోజకవర్గంలో నెలకొల్పడం చాలా హర్షించదగ్గ విషయమని ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు కోసం కృషిచేసిన రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నామని శనిగరపు సాహూ అన్నారు.

# మున్సిపాలిటీలో పన్నుల భారాన్ని తగ్గించాలి

- సిపిఐ (ఎం) మండల కమిటీ సమావేశంలో
- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య



**మరిపెడ,మార్చి26(ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లో పెంచిన పన్నుల భారాన్ని తగ్గించాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని జరిగిన మండల కమిటీ సమావేశంలో వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న మరిపెడను ఏకంగా మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం తదనంతరమే తన స్వార్ధ రాజకీయాల కోసం పన్నులు పెంచడం తో కొంతమందికి భారంగా మారిందని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పన్నులు పెంచడంతో పట్టణ ప్రజలు తట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. 500 జనాభా కలిగిన తండాలను తండ పంచాయతీలు చేయకుండా మున్సిపాలిటీలో యాడ్ చేసి తండాలను పట్టణ కేంద్రాలను ఒకే కోణంతో చూడడం సరైనది కాదన్నారు. 2017 ఏర్పడిన మున్సిపాలిటీ తండాలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్న చందంగా ఉందని ఆరోపించారు. అంతేగాక గతంలో వచ్చిన నిధులు మున్సిపాలిటీకి ఖర్చుపెట్టిన వివరాలను బహిర్గతం చేయాలని అధికారులను కోరారు. మున్సిపాలిటీ వచ్చిన నిధులన్నీ అభివృద్ధి చేయకుండానే ఎవరి జేబులోకి వెళ్ళాయో పట్టణ ప్రజలందరికీ తెలుసన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి పెంచిన ఇంటి పన్ను ఆదాయ పన్ను భారాన్ని తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉంటే పట్టణంలో కొన్ని వార్డులలో మంచినీటి కొరత ఏర్పడుతుందని మిషన్ భగీరథ నీరు పూర్తిస్థాయిలో అందటం లేదని అధికారులు స్పందించి తాగునీటి కొరత లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య, మండల కమిటీ సభ్యులు కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, బోడపట్ల రాజశేఖర్, దొంతు మమత తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఫోర్స్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన పోటీలు

- పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు
- బహుమతులు అందజేసిన కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం






**వర్ధన్నపేట మార్చి 26 (ప్రజా జ్యోతి):** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో చైతన్య కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ.... మానవ చర్యల కారణంగా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందన్నారు. చైతన్య కళా సంస్థ వారు పర్యావరణ పరిరక్షణపై ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతిని ప్రేమించడం, కలిసి జీవించటం జీవన విధానంలో భాగం చేసుకోవాలన్నారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన భవిష్యత్తును అందించడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా, ప్రకృతిలోని అన్ని ప్రాణులను రక్షించుకోవటం మనందరి బాధ్యత అని, ప్రకృతి పరిరక్షణకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలి అని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్, మున్సిపాలిటీ కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, ఎస్సై భూక్యా చందర్, గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, మల్లీఖార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సిలువేరు కుమారస్వామి, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్, ఆల్ ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపల్ సింహాద్రి, వేణు, చైతన్య కళా సంస్థ సభ్యులు వల్లందాస్ లక్ష్మణ్, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్, ప్రభాకర్, ప్రవీణ్, విక్రమ్, కుమారస్వామి, రాజు, కుమార్, శివ, కనకయ్య, రమేష్, చిట్టి, చందు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన






– ప్రిన్సిపాల్ సరిత

**రాయపర్తి, మార్చి 26, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమినెంట్ ఎక్స్పర్ట్స్ టాక్స్ లో భాగంగా ఉదయం వెలాంగణి,లాయర్ మోటివేషన్ స్పీకర్ స్ఫూర్తి దాయకమైన ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. విద్యార్థులు తమ జీవితంలో సాధించవలసిన లక్ష్యాల గురించి వివరించడం జరిగింది. భారతీయ చట్టంలోని కొన్ని సెక్షన్స్ మరియు వాటి ఉపయోగాలని విద్యార్థులకి వివరించడం జరిగింది.మోటివేషన్ స్పీకర్ ను ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. మధ్యాహ్నం కమలాకర్ ఎస్బిఐ, రాయపర్తి ఫైనాన్షియల్ లిటరసీలో(ఆర్థిక అక్షరాస్యతలో) భాగంగా విద్యార్థులకి బ్యాంకింగ్ కి సంబంధించిన వివిధ అంశాల గురించి వివరించడం జరిగింది. సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమ అనంతరం కమలాకర్ నీ పాఠశాల ప్రిన్సిపాల్ సరిత మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించడం జరిగింది.

# రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు తేదీ పొడిగించాలి..

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు..



**ఎల్కతుర్తి మార్చి 26 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాటాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు ఏప్రిల్ 5 వరకు మాత్రమే ఉండడంతో కులము ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో యువత దరఖాస్తు చేసుకున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో పని భారంతో ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలి అన్నారు. రేషన్ కార్డు లేని యువత ఆందోళన చెందుతున్నారు కావున వారికి అవకాశం కల్పించాలి. గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపిక కాబడిన లబ్ధిదారులకు ఇప్పటివరకు నిధులు మంజూరు కాలేదు. తక్షణమే వారికి నిధులు మంజూరు చేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాలి. రాష్ట్ర వార్షిక బడ్జెట్లో నిధుల కేటాయింపులు కాగితాలకే పరిమితం కాకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు మంజూరు చేసి బడుగు బలహీన వర్గాల యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు బ్యాంకు లింకేజీ వలన బీసీ ఎస్సీ ఎస్టీ యువకులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి కార్పొరేషన్ల ద్వారా నేరుగా యూనిట్లు గ్రౌండింగ్ జరిగేలా చూడాలి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల ఏపీవోను బదిలీ చెయ్యండి

- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ
- డిఆర్‌డిఓపిడికి వినతి పత్రం



**మరిపెడ, మార్చి26(ప్రజాజ్యోతి) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మరిపెడ మండలం ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న మంగమ్మ దీర్ఘకాలికంగా ఒకే చోట గత 13 సంవత్సరాలుగా పనిచేస్తూ వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నందున బదిలీ చేయాలని డిఆర్‌డిఓపిడికి వినతి పత్రం ఇచ్చిన సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ.. ఈ సందర్భంగా ప్రకటనలో తెలియజేస్తూమరిపెడ మండలంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతి అవకతవకలు ఇటీవల కాలంలో భారీ స్థాయిలో బయటపడటం తన సొంత మండలం లోని తాను దీర్ఘకాలంగా పనిచేయడం వలన రాజకీయ ప్రాబల్యం ఉండటం వలన సాధారణ బదిలీలు జరిగిన కూడా తాను ఇక నుండి బదిలీ కాకుండా మళ్లీ ఇదే చోట యధావిధిగా పోస్టింగ్ లో కొనసాగుతూ వస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీలల్లో అందరూ ఏ పీ ఓ లు నాలుగు ఐదు సంవత్సరాలకి ఇతర మండలాలకు బదిలీ అయినారు కానీ మరిపెడ ఏపీవో మాత్రం గత 13 సంవత్సరాల నుండి మరిపెడ మండలం నుండి బదిలీ కాలేదు ఈ మండలం నుండి బదిలీ చేయాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది అని తెలియజేశారు.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఉపయోగించుకోండి

: ఎంపీడీఓ శ్రీనివాస్ రావు

**మహాముత్తారం, మార్చి 26 ప్రజాజ్యోతి :** రాజీవ్ యువ వికాస్ – 2025 పథకాన్ని మండలంలోని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రావు అన్నారు.అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు 50000 రూపాయలకు 100% సబ్సిడీ రు:500001/- నుండి100000/- 90% సబ్సిడీ.100001/- నుండి 200000/-80% సబ్సిడీ,200001/- నుండి 400000/-70% సబ్సిడీ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.మీ సేవలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అన్ లైన్ దరఖాస్తు పత్రం ఆధార్ కార్డు పాన్ కార్డ్ రేషన్ కార్డ్ కుల ధృవీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం పాస్ ఫోటోలు 3లతో కలిపి 3 సెట్స్ మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు ప్రకటనలో తెలిపారు.

# 42వ డివిజన్‌లో ఘనంగా కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు, రాష్ట్ర మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు కుమార్తె అయిన కొండ సుష్మిత పటేల్ కు జన్మదిన వేడుకలు 42వ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. బుధవారం 42వ డివిజన్ రంగశాయిపేటలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఆధ్వర్యంలో కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం మరియు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గుండు చందన పూర్ణచందర్ కేకును కట్ చేసి, పండ్ల పంపిణీ చేసినారు. అనంతరం వరంగల్ పోచమ్మ మైదాన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ మరియు మహా అన్నదాన కార్యక్రమాలలో 42 డివిజన్ కు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరైనారు. ఈ కార్యక్రమాలలో తూర్పు సోషల్ మీడియా ఇన్చార్జ్ సోమ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోలుగొడ్డు అనిల్, జినుక రమేష్, కర్ర కుమార్, విలాసాగరం శ్రీనివాస్, ఎండి బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, పూసల కిరణ్, మజ్జిగ తిరుమల్, బండ్ల ప్రవీణ్, శంకేసి అనిల్, వడ్డే శిరీష్, ఆవునూరి కుమార్, పోశాల మల్లికార్జున్, బత్తిని వీరభద్రయ్య, వనం వేణు, పాల రంజిత్, విలాసాగరం కృష్ణ, కంచ మల్లయ్య, బొల్లికొండ విజయలక్ష్మి, సోమ అనిల్, దార బోయిన నగేష్, కేడల శేఖర్, శివ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కోదాడ టౌన్ ,మార్చి 26 ( ప్రజా జ్యోతి):
ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ ఆటోలను నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామనీ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ హెచ్చరించారు. కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు,




తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆటోలు, మినీ టాటా ఏసీ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. హైవేలో వెళ్లేటప్పుడు యూటర్న్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆటోలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారంఅందించాలన్నారు..ప్రజలకు ఇబ్బంది కలిగించే అకతాయిలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైవర్లంతా డ్రైవింగ్ లైసెన్స్-ఆర్‌సీ ఉంచుకోవాలని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా అందజేసిన మాజీ కౌన్సిలర్ పచ్చల హేమలత జగన్

భువనగిరి, మార్చ్ 26(ప్రజాజ్యోతి):
పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని.ప్రతి సంవత్సరం లాగాఈ సంవత్సరం,కూడా భువనగిరి స్థానిక,20 వార్డ్ మాజీ కౌన్సిలర్.పచ్చాల హేమలత జగన్మోహన్ సొంత నిధులతో.. 20 వార్డు.ముస్లిం సోదరులకు. కీర్తి,శేషులు సయ్యద్ హష్మ తుల్లా షా జ్ఞాపకార్థం తో రంజాన్.తోఫా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ముల్తాని మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం లో ఉ



పవాస దీక్షలో ఉన్నవారికి సహాయం చేయడం సంతోషం గా ఉందని అన్నారు.అలాగే ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు.అదే విధంగా భువనగిరి పట్టణ ప్రజలు అల్లాహ్ దయతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నరాల ఎట్టయ్య.సయ్యద్ ముల్తానిషా (ముత్తు)వెలిగి సురేందర్,ఎండీ అక్బర్,హరూన్ షరీఫ్ చాగంటి, సురేష్ పల్లెపాటి రామాంజ నేయులు,నాగారం శంకర్ ఉబేద్. కర్తల జగన్, మాధగోని కిషన్ బాబు, మాటూరు శివ,ఇండ్ల బాలరాజ్, సద్దాం మరియు భీష్మ యూత్ సభ్యులు గాంధీనగర్, వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న ప్రజా సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఆఫీస్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి

భువనగిరి,మార్చ్ 26(ప్రజాజ్యోతి )
భువనగిరి పట్టణంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న మున్సిపల్ ఆఫీస్ ముందు జరుగు ధర్నాలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సుందరయ్య భవన్లో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పట్టణంలో దీర్ఘకాలంగా,పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారం కాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు



ముఖ్యంగా ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, మోరీలు, నీటి వసతి లేక ప్రజల అవస్థలు పడుతున్నారు.నిర్మాణం పూర్తయిన ఇంకా ప్రారంభానికి నోచుకోని ఇంటిగ్రేడ్ మార్కెట్ భవనం,అంబేద్కర్ భవనం అలాగే అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు. లబ్ధిదారులకు పట్టా కాయితాలు ఇచ్చారు కానీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు పూర్తి కాలేదు నిధులు శాంక్షన్ అయినా పనులు పూర్తి చేయనటువంటి అధికారుల వైఫల్యం తక్షణమే పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లను ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలలో మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2,500 వెంటనే ఇవ్వాలని పెండింగ్లో ఉన్న రేషన్ కార్డు,పెన్షన్లు,వెంటనే ఇవ్వాలని అన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యల పైన జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కల్లూరి నాగమణి,పట్టణ కమిటీ సభ్యుడు వల్దాస్ అంజయ్య పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో అప్రమత్తత అవసరం!!!

**-హెచ్చరిక సూచికలేవీ?**
**-ప్రమాదం జరిగితే..**
**-సరదా మాటున.. ప్రమాదాలు**
**-అప్రమత్తతే శ్రీరామ రక్ష**

నిడమనూరు, మార్చి 26,(ప్రజాజ్యోతి):
నగరాలు, పట్టణాల్లోనైతే ఈత కొలనులు అందుబాటులో ఉంటాయి. అక్కడ శిక్షకులు ఉంటారు. పెద్దలూ తోడొస్తారు..గ్రామాలల్లో, తండాల్లో ఇలాంటి పరిస్థితి ఉండదు. నేర్చుకోవాలనే తొందరలో సరైన జాగ్రత్తలు తీసుకోకుండా నీళ్లలోకి దూకుతున్నారు. ప్రాణాల మీదకు కొని తెచ్చుకుంటున్నారు. ఈత కొట్టడానికి వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు ఒక కంట కనిపెడుతుండాలి. లేనిపక్షంలో మిగిలేది కడుపుకోతే.బడికి సెలవులు వస్తే చాలు విద్యార్థులు ఆటవిడుపు కోరుకుంటారు.. వేడి వాతావరణంలో నీటిని చూస్తే పిల్లలకు పండగే.. కానీ ఈత సరదాతో కొంతమంది బాలలు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.. ప్రావీణ్యం లేక కుంటల్లో, చెరువుల్లో, కాలువల్లో దిగుతున్న చిన్నారులు తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నారు.



ప్రస్తుతం ఒంటిపూట బడులు నడుస్తున్నాయి.సుమారు 20 రోజులైతే వేసవి సెలవులు ప్రారంభం అవుతాయి.ఈ సమయంలో తల్లిదండ్రులు చిన్నారులకు అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకుంటే పిల్లలు భద్రంగా ఉంటారు.. ఉమ్మడి జిల్లాలో అడపాదడపా ఈత ప్రమాదాలు జరుగుతున్నా.. వేసవిలో మాత్రం జలగండం భారీన పడినవారి సంఖ్య ఎక్కువగానే ఉంటోంది.. సగటున ఏడాదిలో నీటమునిగి చనిపోయినవారి సంఖ్య 30 నుంచి 40 మంది ఉంటుండటం బాధాకరం.

### -హెచ్చరిక సూచికలేవీ?

ప్రమాదాలకు నిలయమైన చెరువులు, కుంటల వద్ద నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో గతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించినా ఆచరణకు నోచుకోలేదు. నీటి సామర్థ్య నిలువ (ఎఫ్‌టీఎల్) స్థాయిని గుర్తించడంతోపాటు లోతుని తెలిపేలా బోర్డులు ప్రతి కుంట వద్ద ఉండాలి. పైగా గ్రామాల్లోని ప్రతి చెరువు నుంచి మట్టిని పంట పొలాలకు, ఇటుక బట్టీలకు తరలించారు. దీంతో

**ఈత.. పిల్లలకు సరదా.. చెరువు, కుంట, బావి.. ఇలా నీటి వనరు కనిపిస్తే చాలు వారి మనసు అటువైపు లాగుతోంది. ప్రస్తుతం ఇంటర్‌విద్యార్థులకు పరీక్షలు పూర్తి కావడంతో, పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి.ఇది ఇలా ఉంటే మరొక 15-20 రోజుల్లో సెలవు రావడంతో ఈత కొట్టడానికి యువత ఉత్సాహం చూపుతున్నారు. ఈ సరదా ప్రాణాల మీదకు తెస్తోంది.. తల్లిదండ్రులకు గుండెకోత మిగుల్చుతోంది.**

చెరువు మధ్యలో కాకుండా అంచుల వెంబడే భారీ గుంతలు ఏర్పడ్డాయి. పిల్లలు అంచుల్లోనే ఆడుకుంటా మనుకుంటు న్నా..దగ్గరలో ఉండే భారీ గుంతలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. జలాశయాల తిరుగు జలాల వైపు పర్యవేక్షణ కొరవడటంతో కొందరు ఆ ప్రాంతంలో ఈతకు దిగుతున్నారు.

### -ప్రమాదం జరిగితే..

ఈ పద్ధతి ద్వారా నీటిలో మునిగిపోతున్న వ్యక్తిని రక్షించే వీలుంటుంది. అయితే రక్షించబోయే వ్యక్తికి ఈత రావడంతోపాటు ధైర్యం ఉండాలి. నీటిలో మునుగుతున్న వ్యక్తి వెనుక నుంచి వెళ్లి అతని వెంట్రుకలు, అండర్‌వేర్, మొలతాడు వంటి వాటిల్లో ఏదో ఒకటి పట్టుకుని ఒడ్డుకు తీసుకురావాలి.

### -పరోక్ష పద్ధతి..

ఈ పద్ధతి ద్వారా ఈత వచ్చిన వారితో పాటు రాని వారు కూడా నీటిలో మునుగుతున్న వారిని రక్షించవచ్చు. రక్షించే వారు నీటిలోకి దిగకుండా ఒడ్డున ఉండే ప్రమాదంలో చిక్కుకున్న వారు మునిగిపోకుండా ఆసరాగా ఒడ్డు నుంచే దేన్నయినా



పట్టుకునేలా అతనికి అందించాలి. ఒడ్డుకు దగ్గరగా నీటిలో మునుగుతున్న వ్యక్తి ఉంటే అతనికి ఆ సమయంలో అక్కడ అందుబాటులో ఉన్న కర్ర, టవల్, ప్యాంట్ వంటివి అందించి ఒడ్డుకు లాగాలి. దూరాన ఉంటే తాడు, పొడవాటి కర్రను అందించి ఒడ్డుకు చేర్చాలి. నీటిపై తేలియాడే పరికరాలను అతను అందుకునేలా నీటిలోకి విసిరి వేయాలి.

### -ప్రథమ చికిత్స ఇలా:

నీటిలో ప్రమాదానికి గురైన వ్యక్తిని ఒడ్డుకు చేర్చగానే అతన్ని వెల్లకిలా పడుకోబెట్టాలి. ఛాతిపై చేతులతో ఒత్తి నీరు ఏమైనా మింగితే బయటకు వచ్చేలా చేయాలి. అవసరమైతే నోట్లో నోరు పెట్టి కృత్రిమ శ్వాసను అందించాలి. ప్రథమ చికిత్స అనంతరం వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యులకు చూపించాలి.

### -సరదా మాటున.. ప్రమాదాలు...

వేసవి సెలవుల్లో విద్యార్థులు ఈత ఆసక్తి ఎక్కువగా ఉంటుంది.. సరదాగా ఉండటం.. ఉక్కపోతకు ఉపశమనంగా ఉండటంతో బాలలు పట్టణాల్లో అయితే ఈత కొలనుల బాట పడితే పల్లెల్లో, శివారు ప్రాంతాల్లో కుంటలు.. చెరువులు.. కాలువల వద్దకు వెళ్తారు. అక్కడ రక్షణ చర్యలు లేక.. ఈత సరిగా రాక నిండు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.. ఏటా పదుల సంఖ్యలో ఇలాంటి ప్రమాదాల్లో మృతి చెందుతున్నారు.

### -అప్రమత్తతే శ్రీరామ రక్ష..

- చెరువులు, కాలువల్లో ఈతకు వెళ్లే బాలల వెంట పెద్దవారు వెళ్లాలి. ఈత రాకుండా బాలలే ఒంటరిగా వెళితే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో వారికి అవగాహన కలిగించాలి. బడులల్లో ఉపాధ్యాయులు కూడా ఈ విషయమై విద్యార్థులకు జాగ్రత్తలు చెప్పాలి.
- బావులు, కాలువలు, చెరువులు, కుంటల్లో ఈత కొట్టే ముందు కర్ర సాయంతో లోతును పరిశీలించాలి. నీటి ప్రవాహ వేగాన్ని కూడా అంచనా వేసుకోవాలి.
- నేర్చుకునే దశలో కచ్చితంగా ట్యూబ్‌లు వినియోగించాలి. పూర్తిగా ఈత కొట్టడం వచ్చాకే లోతుకు వెళ్లాలి.
- సెలవుల సమయంలో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి.
- విహార యాత్రలు, తీర్థయాత్రలకు వెళ్లినప్పుడు నదులు, గుండాల్లో స్నానం ఆచరించాలే తప్ప అక్కడి వాటిల్లోకి ఈత కొట్టడం చేయొద్దు.
- కాలువలు, చెరువులు, బావులు, కుంటలు వంటి వాటిల్లో ఈత రాకముందే దిగే ప్రయత్నం చేయడం మంచిది కాదు.
- బావులు, చెరువుల వద్ద స్నేహితులతో పార్టీలు జరుపుకొనే యువత మద్యం మత్తులో నీటిలో దిగే ప్రయత్నాలు చేయడం మంచిది కాదు.
- మట్టిని లోతుగా తవ్విన ప్రాంతాల్లో, నిలిచిన నీటిలో లోతు తెలియదు కాబట్టి ఇలాంటి వాటిల్లో ఈతకు సాహసం చేయొద్దు. అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా హెచ్చరికల సూచికలను ఏర్పాటు చేయాలి.
- జలాశయాల్లో లోతు ఎంత ఉంటుందో అంచనా వేయడం తెలియదు కాబట్టి అందులో ఈత కొట్టడం ప్రమాదకరం.
- ఈత కొలనుల్లో నేర్చుకునేందుకు వెళ్తున్నప్పుడు అక్కడ సుశిక్షితులైన కోచ్‌లు, ఇతర సిబ్బంది ఉన్నారా.. రక్షణ చర్యలు సరిగా ఉన్నాయా పెద్దలు పరిశీలించాకే పిల్లలను పంపించాలి.
- గ్రామీణ ప్రాంతాల్లో ఈతలో నైపుణ్యం గల తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు లోతు తక్కువగా ఉన్న వాగులు, కుంటల్లో చిన్నారుల వెంట ఉండి రక్షణ చర్యల వెంట ఉండి రక్షణ చర్యల మధ్య సెలవుల్లో ఈత నేర్పించాలి.
- ఈత రాకున్నా స్నేహితులు బలవంతం చేస్తున్నారని జలాశయాల్లోకి దిగే సాహసం చేయొద్దు.

## ఆరోగ్య సమస్యలు రాకుండా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### చింతపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ కస్తూర్బా గాంధీ బాలిక, విద్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నల్గొండ మార్చి 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):
ఆరోగ్య సమస్యలు రాకుండా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని



ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎప్పటిలాగే ఓపి రిజిస్టర్ ,సిబ్బంది హాజరు రిజిస్టర్, ఇన్ పేషెంట్లు, ఔట్ పేషెంట్లు, మందులు, ఇతర స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. బుధవారం ఓపి పేషంట్ల వివరాలను డాక్టర్ శ్రీదేవితో అడిగి తెలుసుకున్నారు. కాగా బుధవారం చింతపల్లి పి హెచ్ సి కి 84 మంది రోగులు రాగ, కొంతమంది ఇన్ పేషెంట్లు, అవుట్ పేషంట్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి ద్వారా వివరాలను కనుక్కున్నారు. ఆసుపత్రి కి ఏ సమస్యతో వచ్చారని.......? ఏ జబ్బుతో బాధపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కెనాన్ ద్వారా అందిస్తున్న సేవలను డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పీ హెచ్ సిలో కాన్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారాన్ని తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారితో పాటు, వారి పిల్లలు బాగుంటారని తెలిపారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి పిల్లలతో ముఖాముఖి మాట్లాడారు. తరగతి గదిలోకి వెళ్లి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు. పాఠశాల కిచెన్ గది బాగా లేకపోవడం, రూఫ్ సరిగా లేకపోవడంతో డిఇఓ తో మాట్లాడి వెంటనే వాటిని బాగు చేయించాలని



నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఆ తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో తాగునీటి సరఫరా, తదితర అంశాలపై దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులతో మాట్లాడారు. తాగు నీటి ఎలా ఉందని ఏ ఈ ని అడిగి తెలుసుకున్నారు. హరిజనాపురంలో వాటర్ ట్యాంకు పాతబడిపోయిందని, కుర్మపల్లి, కురుమేడ్ గేట్ల వద్ద సమస్య ఉండగా, ఇది వరకే డిఎంఎఫ్టి ద్వారా జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేశారని, పనులు మొదలు పెడుతున్నామని ఏఈ చెప్పారు. హరిజనపురంలో కొత్త వాటర్ ట్యాంకు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతేకాక అప్పటివరకు నీటి ఇబ్బందులు లేకుండా కొత్త బోర్ వేసుకునేందుకు కలెక్టర్ అనుమతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ, మిషన్ భగీరథ ఏ ఈ తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ లో జీరో అవర్ లో మాట్లాడిన భువనగిరి ఎంపీ చామల

భువనగిరి,మార్చ్ 26(ప్రజాజ్యోతి):
దేశవ్యాప్తంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఏజెంట్లు చేస్తున్న నిరసనల సమస్యపై ఈ సభలో మాట్లాడేందుకు నాకు అవకాశం,ఇచ్చినందుకు ధన్యవాదాలు.భారతదేశ బీమా రంగానికి వెన్నెముకగా నిలిచే ఈ ఏజెంట్లు, ఎల్ఐసి మరియు రెగ్యులేటరీ అధికారులు విధించిన ఇటీవలి పాలసీ మార్పుల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.మొదటిది ఏజెంట్లకు మొదటి సంవత్సరం కమీషన్‌ను,35% నుండి 28%కి తగ్గించాలనే నిర్ణయం వారి ఆదాయాలను గణనీయంగా ప్రభావితం చేసింది. మరియు పాలసీ దారుడు ఐదేళ్లలోపు పాలసీని సరెండర్ చేస్తే,ఏజెంట్లు వారి కమీషన్‌లో కొంత భాగాన్ని తిరిగి ఇవ్వాలనే క్లాజ్‌ని ప్రవేశపెట్టిన నిబంధన వారిని ఆర్థికంగా



కష్టతరమైన స్థితిలో ఉంచింది.ఏజెంట్లు ఇప్పటికే హెచ్చుతగ్గుల ఆదాయాలతో పోరాడుతున్నారు.మరియు ఈ కొత్త నిబంధన వారి భారాన్ని పెంచింది,వారి వృత్తిని నిలకడలేనిదిగా చేసింది.అంతేకాకుండా, జీవిత మరియు ఆరోగ్య బీమా పాలసీలపై 18% వస్తువులు మరియు సేవల పన్ను చాలా అవసరమైన ఆర్థిక భద్రతను కొనుగోలు చేయ కుండా పాలసీదారులను నిరుత్సాహపరుస్తుంది.బీమా వంటి ముఖ్యమైన సేవలపై అధిక పన్ను విధించడం భారతదేశంలో ఆర్థిక చేరికను విస్తరించడం మరియు బీమా వ్యాప్తిని పెంచడం అనే ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా నడుస్తుంది.కమీషన్ కోతలను పునఃపరిశీలించాలని నేను ఆర్థిక మంత్రిత్వ శాఖను కోరుతున్నాను మరియు వారి నియంత్రణకు మించి పాలసీ సరెండర్‌ల కోసం ఏజెంట్‌లకు జరిమానా విధించబడకుండా చూసేందుకు క్లాబ్యాక్ నిబంధనను సవరించాలని కోరారు.విస్తృత బీమా దత్తతలను ప్రోత్సహించడానికి మరియు పాలసీదారులపై భారాన్ని తగ్గించడానికి జీవిత మరియు ఆరోగ్య బీమా పాలసీలపై జి ఎస్టీ ని తగ్గించడం కూడా అవసరమని అన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### పరీక్షలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సవ్యంగా నిర్వహించేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):
పదో తరగతి పరీక్షలలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా, కొండమల్లెపల్లి కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో పోలీస్ భద్రత, బుధవారం పరీక్షకు హాజరైన విద్యార్థులు, పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్, జిరాక్స్ కేంద్రాల మూసివేత, పరీక్ష కేంద్రంలో తాగునీరు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స ఏర్పాట్లు, తదితర అన్ని వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సవ్యంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎస్పీ మౌనిక ,ఆర్డిఓ రమణారెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



## పనులు వేగవంతం చేసి త్వరగా ప్రజలకు అందుబాటులో కి తేవాలి

### అధికారులను కోరిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,రూరల్ మార్చ్ 26(ప్రజాజ్యోతి):
నందనం,నుండి సిరివేణి కుంట వెళ్లే మార్గంలో బ్రిడ్జి నిర్మాణం గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మంజూరై,మొదలైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆగిపోయిన పనులను స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నాలు చేయడంతో ఇటీవల మొదలైన పనులను భువనగిరి,మాజీ శాసన సభ్యులు,పరిశీలించి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు తొందరగా అందుబాటులోకి తీసుకురా వాలని తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,కంచర్ల రామ కృష్ణారెడ్డి భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ఎన్నబోయిన ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు జనగాం పాండు,ఏ వి,కిరణ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి నాయకులు వెంకటేష్,ర్యాకల శ్రీనివాస్ భగత్,సతీష్ నిలకొండ శివ,ధనంజయ మురళి అశోక్,కొండల్ భాస్కర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవుని పల్లి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులను, చీఫ్ సూపరింటెండెంట్ గదులను పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు అధికారులతో మాట్లాడుతూ, పరీక్ష సమయానికి ముందే విద్యార్థులను నిశిత పరిశీలన చేసి కేంద్రం లోనికి పంపించాలని, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా పరిశీలించాలని తెలిపారు. కేంద్రంలో త్రాగునీరు, టాయిలెట్స్, మెడికల్ సదుపాయాలు, రవాణా వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ, డిపార్టుమెంటు అధికారిని మేరీ వర్ధనం, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేద లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మార్కవుట్ ఇవ్వాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్, విద్యుత్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అర్హులైన నిరుపేద లబ్ధిదారుల జాబితాల ప్రతిపాదనల మేరకు మంజూరు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని, అట్టి నిర్మాణాలకు సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు మార్క్ అవుట్ ఇవ్వాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని, బేస్ మెట్ వరకు ఇంటి నిర్మాణాలు జరిగిన వాటి వివరాలు యాప్ లో అప్ లోడ్ చేయాలని, అట్టి వాటికి ప్రభుత్వం నుండి లక్ష రూపాయలు మొదటి విడతలో ప్రభుత్వం నుండి నిధులు లబ్ధిదారునికి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంక ప్రారంభించని ఇండ్లను త్వరగా నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. లబ్ధిదారులను నిర్మాణాలకు ప్రోత్సహించాలని సూచించారు. ఇందిరమ్మ డేమో ఇళ్లను త్వరగా నిర్మాణాలు పూర్తిచేయాలని తెలిపారు. మండలాల వారీగా ఇంటి నిర్మాణాలపై పంచయతీకార్యదర్శులు, ఎంపీడీఓ లతో సమీక్షించారు. రెండు పడక గదుల నిర్మాణాల కాలనీల్లో నీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆయా పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చందర్, హౌసింగ్ పి.డి. విజయపల్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, డిప్యూటీ ఈ ఈ లు, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ యువ వికాసం స్కీం తేదీని పొడిగించాలి

– రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తులు తీసుకోవాలి

– ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ డిమాండ్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26. బుధవారం ఏంసిపిఐయు పార్టీ కార్యాలయంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం బాగానే ఉంది కానీ ఎమ్మార్వో ఆఫీసులలో క్యాస్ట్ ఇన్కమ్ సైట్ ప్రాబ్లమ్ వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అదే విధంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని రేషన్ కార్డుతో సంబంధం లేకుండాఈ యొక్క పథకానికి అర్హులు అయ్యే విధంగా ప్రభుత్వం చూడగలరని ఇదే అదునుగా తీసుకొని కొంతమంది నాయకులు ప్రజల దగ్గర డబ్బులు లాగాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోగలరు ఎమ్మార్వో ఆఫీసులలో క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు కూడా వేగవంతం జరుగుతుంది.

## పేద వృద్ధురాలికి, వృద్ధుడికి ఉచితంగా ఒక పూట భోజనం పెడుతున్న హెూటల్ యజమాని రామకృష్ణ!



ప్రజా జ్యోతి, బీర్కూర్ మార్చ్ 26. కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో రామకృష్ణ అనే వ్యక్తి ఒక వినూత్న ఆలోచన చేశాడు. బీర్కూరు గ్రామానికి చెందిన రామకృష్ణ ఒక సంవత్సరం నుండి హెూటల్ నడిపిస్తున్నాడు హెూటల్ ద్వారా వస్తున్న ఆదాయంలో కొంత ప్రతిరోజు ఒక పేదవాడికి ఒక పేదరాలికి, ఒక పూట అన్నం ఉచితంగా పెడుతూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. అక్కడికి వెళ్లిన ప్రజా జ్యోతి ప్రతినిధి ఎవరికి రాని ఆలోచన మీకు ఎలా వచ్చిందని పలకరించగా, ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, కొందరు ఒక పూట కూడా తినలేని పరిస్థితిలో ఉన్నారని, అలాంటి వారికి పిలిచి అన్నం పెట్టడం వలన ,నా తల్లిదండ్రులు గుర్తుకు వస్తారని తెలిపారు .ఆయనకు భార్య , బాబు, పాప ఉన్నారన్నారు.

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు

– ఐపీఎల్ బెట్టింగ్‌పై పోలీసుల కామారెడ్డి పోలీసుల ప్రత్యేక దృష్టి



కామారెడ్డి (ప్రజాజ్యోతి) టౌన్ మార్చి 26. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ల నేపథ్యంలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలను అరికట్టేందుకు కామారెడ్డి టౌన్ సిఐ కె.చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. కామారెడ్డి జిల్లా లో ఐపీఎల్ బెట్టింగ్‌కు అలవాటు పడే వారిలో చాలా మంది అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడం కోసం టెక్నికల్ టీం, స్పెషల్ టీంల సహాయంతో బెట్టింగ్ నిర్వహించే వారిని గుర్తించి, కామారెడ్డి జిల్లా లో ఐపీఎల్ బెట్టింగ్‌కు అలవాటు పడే వారిలో చాలా మంది అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడం కోసం టెక్నికల్ టీం, స్పెషల్ టీంల సహాయంతో బెట్టింగ్ నిర్వహించే వారిని గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవల కొన్ని ప్రభుత్వ నిషేధిత బెట్టింగ్ యాప్‌లను ఉపయోగిస్తూ, ఆన్లైన్ ద్వారా బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఘటనలు వెలుగుచూశాయని, ఇలాంటి యాప్‌లను ప్రమోట్ చేసిన వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ యాప్‌లను వినియోగిస్తూ బెట్టింగ్‌కు పాల్పడే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెట్టింగ్ గురించి సమాచారం తెలిసిన చో (ఫోన్:87126 86145 ) నంబర్‌కు సమాచారం అందించాలని కామారెడ్డి టౌన్ సిఐ కె. చంద్రశేఖర్ రెడ్డి కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు హామీ ఇచ్చారు.

## పేద ప్రజలకు స్థలాలు ఇవ్వాలని అడిగిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీని అరెస్ట్ చేయడం సిగ్గుచేటు

– సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26. పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అడిగిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీని అరెస్టు చేయడం సిగ్గుచేటు అని సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో పేద ప్రజలకు 2007లో ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చి వారికి ఆ స్థలం చూపించకుండా రామోజీ ఫిలిం సిటీకి వత్తాసు పలుకుతూ పేద ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని రామోజీ ఫిలిం సిటీకి అప్పగించడంపై గతంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన 75 మంది పేద ప్రజలపై కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు అన్నారు. బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఆ జిల్లా పార్టీ నాయకులతో, 400 మంది పేద ప్రజలతో కలిసి వెళ్లి ఇదేంటి అని ప్రశ్నించిన ఆయన్ను అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్యగా ఆయన అ భి వ ర్ణి ం చా ర ు . ప్రభుత్వాలకు చేతకాకపోతే సిపిఎం ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీగా ప్రభుత్వ స్థలాలు గుర్తించి మేమే పంపిణీ చేస్తామని మరోమారు హెచ్చరించారు. పోలీసులు రాష్ట్ర కార్యదర్శి పట్ల, ఆ జిల్లా నాయకులు ప్రజల పట్ల మరి దురుసుగా ప్రవర్తిస్తూ అరెస్టు చేయడం ఏంటని, బూతులు తిడుతూ పేద ప్రజలపై దాడులు చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. సిపిఎంపార్టీ రాష్ట్ర కార్యదర్శి అరెస్టు పట్ల ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

– గెజిటెడ్ అధికారులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిస్ సంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీ ని జిల్లా కలెక్టర్ ఆశిస్ సంగ్వాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ఆ కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు ప్రతి పనిలో చురుకుగా పాల్గొని జిల్లాకు రాష్ట్రంలో మొదటి పేరు వచ్చేలా విధులు నిర్వహించాలన్నారు. ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తేవాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గెజిటెడ్ అధికారులు రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, మహిళా దినోత్సవం, బతకమ్మ సంబరాలు, తదితరవి జరుపుతూ ఉద్యోగులు తమ ఐక్యతను చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ( లోకల్ బాడీస్ ) శ్రీనివాస్ రెడ్డి, ( రెవెన్యూ ) విక్టర్, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఆర్ దేవేందర్, కార్యదర్శి సాయి రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి, శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి భూమయ్య, రాజలింగం, మౌనిక, సిపిఓ రాజారాం, రమేష్, సంతోష్, జ్యోతి, దయానంద్, జగన్, మోహన్, సబితా తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

– విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో

ఇంటర్మీడియట్ నోడల్ అధికారికి వినతిపత్రం అందజేత



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ, బి వి ఏం సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈఏపిసిఈటి, నెట్, పేరిట కోచింగ్ సెంటర్లు నడుపుతూ ఒక్క విద్యార్థి నడి 45 రోజుల శిక్షణకు పదివేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మూదాం అరుణ్ కుమార్, బి వి ఏం రాష్ట్ర కార్యదర్శి జివిఎం విఠల్, వినోద్, రాహుల్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వెలుగు జర్నలిస్టు మృతి



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలానికి చెందిన వెలుగు పత్రిక విలేఖరి సత్య నారాయణ మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. సత్యం సొంత ఊరు నస్కల్ గ్రామం కాగా జర్నలిస్టుగా భిక్కనూరు మండల కేంద్రంలో స్థిరపడ్డారు. మృతుడికి భార్య ముగ్గురు కూతుర్లు ఉన్నారు . పెద్ద కూతురు కీర్తన, బుధవారం పదో తరగతి పరీక్ష రాయల్సి ఉండగా తండ్రి చనిపోయిన విషయం చెప్పకుండా పరీక్షకు హాజరై విధంగా చేసి పరీక్ష మృతుడికి భార్యతో పాటు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.ఆయన మృతి పట్ల మండలా జర్నలిస్టులు తీవ్ర సంతాపం తెలిపారు, మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జర్నలిస్టు సంఘం ప్రతినిధులు కోరారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణం పై అనుమానాలను నివృత్తి చేయాలి

రామారెడ్డి మార్చ్ 26 (ప్రజా జ్యోతి) కామారెడ్డి రిజినల్ పాస్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ నాయకుల అకాల మరణం పై ఉన్న పలు అనుమానాలను నివృత్తి చేసి క్రైస్తవ సమాజానికి తెలియపర్చాలని పాస్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ రోడ్డు యాక్సిడెంట్స్ అనుమానాల పై పోలీసులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని,అది రోడ్డు ప్రమాదమా..? హత్యా..? సమాజానికి తెలియపర్చాలని డిమాండ్ చేశారు.క్రైస్తవ సమాజం కొరకు అలుపెరుగని పోరాటం చేసిన దైవజనుడని,వారి మరణ వార్త రెండు తెలుగు రాష్ట్రాలలో క్రైస్తవ సమాజానికి తీరని లోటని సేవకుల పక్షమున తన వాక్చాతుర్యంతో డిబేట్ చేసిన గొప్ప నాయకుడిని కొల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అతని కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. సమాజంలో మైనార్టీలపై, దళిత బహుజనులపై, ఆదివాసీ గిరిజనులపై ఎక్కడ అఘాయిత్యాలు జరిగిన సహించేది లేదని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రిజినల్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ కృపాకర్, ఉపాధ్యక్షుడు పాస్టర్ పీటర్ నాయక్, కార్యదర్శి పాస్టర్ స్టీవెన్ రమేష్,ఉప కార్యదర్శి పాస్టర్ పులి జోసేఫ్, కమిటీ సభ్యులు పాస్టర్ రత్నాకర్, పాస్టర్ మోజెస్ మనోహర్, రెవరెండ్ ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ నిధులతో 30 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం: ఎంపీడీవో భాను ప్రకాష్



ప్రజా జ్యోతి ఆర్ సి మార్చ్ 26 బీర్కూర్. బీర్కూరు మండలంలోని బరంగేడ్గి గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ. 30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీడీవో భానుప్రకాష్,ఎంపీవో మహిబూబ్ పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో భాను ప్రకాష్ మాట్లాడుతూ పనులలో గాని ,నాణ్యతలో గాని ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈ గోపినాథ్, కార్యదర్శి గురునాథ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గోండ్ల శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన సన్ రైజ్ విద్యార్థినిలు!



(ప్రజా జ్యోతి) ఆర్ సి బీర్కూర్ మార్చ్ 26. మంగళవారం విడుదల చేసిన నవోదయ పరీక్ష ఫలితాల్లో బీర్కూర్ సన్ రైజ్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఐదో తరగతి విద్యార్థినిలు %%. ధనశ్రీ %జు%. సమీక్ష నవోదయ పాఠశాలకు ఎంపిక అయ్యారు. ఈ మేరకు బీర్కూర్ మండల విద్య వనరుల కేంద్రం లో ఎంపిక అయిన విద్యార్థులను, ఎం ఈవో వెంకన్న సన్మానించి అభినందించారు. అదేవిధంగా సన్రైజ్ ప్రిన్సిపల్ రాజశేఖర్ కు అభినందించారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల రాజశేఖర్, రజిత, శ్రీనివాస్, సల్మాన్, ఇతరులు ఉన్నారు.

## హనుమాన్ దీక్ష స్వాముల మహా మండల పూజ కరపత్రాలను ఆవిష్కరించిన పోచారం



ప్రజా జ్యోతి బాన్సువాడ ఆర్ సి మార్చ్ 26 ఆంజనేయ స్వామి దీక్ష స్వాముల 16వ సామూహిక మహా మండల పడిపూజ కరపత్రాలను బుధవారం వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. హనుమాన్ దీక్ష పీఠం పీఠాధిపతులు దుర్గాప్రసాద్ స్వామీజీ చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1 మంగళవారం సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ శర్మ, కృష్ణారెడ్డి, హనుమంతరావు పటేల్, హనుమాన్ దీక్ష సేవా సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శులు అంబిలిపూర్ రాజు, పాలకుర్తి దత్తు, ఉమా మహేష్ కుమార్, శంకర్ గౌడ్, కల్లేటి వెంకటరమణ, నరేష్, చంద్రశేఖర్ తదితరులు, పాల్గొన్నారు.

## దుర్కి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు జాతీయస్థాయి గుర్తింపు!



ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మార్చ్ 26. బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దుర్కి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపు లభించినట్లు వైద్యాధికారి గిరీష్, సిహెచ్ఓ రవీందర్ తెలిపారు. ఈనెల 13న ఆన్ లైన్ లో ఎన్ క్యూఏఎస్ (%చీూూ%) బృందం సభ్యులు వైద్య సేవలు, రికార్డులను పరిశీలించారు. 92.09 శాతం స్కోర్ తో జాతీయస్థాయిలో గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు.

## కన్నీటి పర్యంతమైన ఎమ్మెల్యే పోచారం



ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మార్చ్ 26. మండలంలోని దేశాయిపేట్ సొసైటీ ఉపాధ్యక్షుడు అంబర్ సింగ్ మంగళవారం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బుధవారం అంబర్ సింగ్ స్వగ్రామం రాంపూర్ తండాకి వెళ్ళి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. అంబర్ సింగ్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది

## బి అర్ ఎస్ పార్టీ నాయకులు దాచరం కనకయ్య

జగదేవపూర్ : మార్చి 26(ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు తమ పంటలు తామే కాల్చుకునే పరిస్థితి వచ్చిందని కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ జగదేవపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. హామీల పేరుతో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మానుకోవాలని మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ పై మాట్లాడే నైతిక హక్కు నీకు లేదని కనకయ్య ఫైరయ్యారు.
బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని పైగా రైతు బంధు మింగిన రాబందు ముఖ్యమంత్రి రేవంత్ అని మండిప డ్డారు. గత బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ నీరు రెండు అంతస్థుల వరకు నీటి సరఫరా అవుతే ఇప్పుడు ప్రజలకు సరిపడినన్ని నీటి సరఫరా కూడా జరగడం లేదని పైగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం కోత విధించిందని ఆరోపించారు. గత కేసీఆర్ పాలనలో గజ్వేల్ నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులతో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారని అన్నారు. గజ్వేల్ కి రైలు, రేక్ పాయింట్, అద్వితీయ మైన ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఎడ్యుకేషన్ హబ్, నాలుగు వరసల రోడ్లు, మహతి ఆడిటోరియం, ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, పాండవుల చెరువు, హార్టీకల్చర్ మరియు అగ్రికల్చరల్



యూనివ ర్శిటీ, గజ్వేల్ రింగురోడ్డు ఇలా చెప్పుకుంటూ పోతే వేల కోట్లతో కేసీఆర్ గజ్వేల్ ని అభివృద్ధి చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గజ్వేల్ లో ప్రారంభించిన దాదాపు రూ.181 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నిలుపుదల చేశారని ఆరోపించారు.
అధికారంలోకి వచ్చి 17 నెలల పాలనలో గజ్వేల్ లోఒక్కరూపాయి పని కూడా చేయలేదన్నారు. గత కేసీఆర్ పాలనలో మల్లన్నసాగర్ భునిర్వాసితులకు రూ.1260 కోట్ల రూపాయలను ఇచ్చామని, 90 శాతం వాళ్ల సమస్యలను పరిష్కరించామని అన్నారు. ఒక 5 నుంచి 10శాతం వరకు న్యాయం చేయాల్సి ఉందని అందుకు రూ.200 కోట్ల వరకు నిధులు విడుదల చేస్తే సరిపో తుందని అన్నారు. ఆనాడు మల్లన్నసాగర్ నిర్వాసితుల పక్షాన రేవంత్ రెడ్డి చేసిన దీక్ష నాటకమా.. లేదా నిజమా అని ప్రశ్నించారు. నిజమైతే అధికారంలో ఉన్నది మీరే కాబట్టి ఎందుకు వారికి న్యాయం చేయలేక పోతున్నారని ప్రశ్నించారు.
"హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నాలకు అనుమతించడం లేదు. పోలీసులు ఆశా కార్యకర్తలను సొమ్మసిల్లేలా కొట్టారు. గతంలో సర్వశిక్షా సిబ్బంది సమ్మెను సర్కార్ అణిచివేసింది. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం చేతులెత్తేసింది. మాఫీ అయినవాళ్లు తక్కువ, కానివాళ్లే ఎక్కువ. రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న వారు పైడబ్బులు చెల్లిస్తే, మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఆరునెలలైనా వారికి మాఫీ చేయడం లేదు. దేవుళ్లమీద ఒట్టుపెట్టి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రైతులను మోసం చేశారు. రాష్ట్రంలో అక్కాచెల్లెళ్లు, నిరుద్యోగులు, రైతులు ఆసరా పింఛనుదారులు దగాపడ్డారు. ఈ విషయమై అసెంబ్లీలో అడిగితే ప్రతిదాడులు చేస్తున్నారు తప్పితే సమాధానాలు ఇవ్వడం లేదు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా ఎత్తేశారు. రుణమాఫీ, రైతు భరోసాపై రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి" అని చెప్పారు,
"వానాకాలం రైతుభరోసా ఎగ్గొట్టారు. యాసంగికి ఊరించి, ఊరించి వేస్తున్నారు. బడా కాంట్రాక్టర్లకు మాత్రం రూ.14 వేల కోట్ల బిల్లులు ఇచ్చారు. విశ్రాంత ప్రభుత్వ ఉ ద్యోగులకు డబ్బులివ్వమంటే ఉండవు! 25వ తేదీ వచ్చినా అంగన్వాడీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేదు. డబ్బుల్లేవంటున్న ప్రభుత్వం... రూ.20 వేల కోట్లతో హెచ్ఎండీఏలో, రూ.15 వేల కోట్లతో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, రూ.7 వేల కోట్లతో జీహెచ్ఎంసీలో టెండర్లు ఎలా పిలుస్తోంది? ఫ్యూచర్ సిటీ పేరు మీద సీఎం అత్తగారి గ్రామమైన ఆమనగల్లుకు రూ.5వేల కోట్లతో 10 లేన్ల రోడ్డు ఎలా వేస్తున్నారు? సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ వెంట పడతాం. రైతుల పక్షాన నిలదీస్తూనే ఉంటాం" అని కనకయ్య స్పష్టం చేశారు.

## ఘనంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి 48వ వార్షికోత్సవ వేడుకలు...

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 26

వెల్దుర్తి మండల కేంద్రంలోని బస్వాపూర్ గ్రామంలో స్వయంబు వెలిసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు





నేటి నుండి అంగరంగ వైభవంగా జరగనున్నాయని ఆలయ పూజారి తెలిపారు. బుధవారం నుండి మూడు రోజులపాటు 48వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలలో పాల్గొని బ్రహ్మోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ మెంబర్స్ కోరారు.

## ముందస్తుగా మధ్యాహ్న భోజన కార్మికుల అరెస్ట్

సిర్గాపూర్ మార్చి 26(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం నుంచి చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న కడ్పల్ గ్రామానికి చెందిన మధ్యాహ్న భోజన కార్మికులను బుధవారం హైదరాబాద్ వెళుతున్న కార్మికులను ముందస్తుగా సిర్గాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ...గతంలో తమకు రావాల్సిన అల్పాహార బకాయి డబ్బులు, ఇచ్చిన హామీల ప్రకారం జీతాలు



పెంచాలని, తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తే అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు.


## కడ్పల్ శ్రీ విద్యాధర సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు

సిర్గాపూర్ మార్చి 26(ప్రజాజ్యోతి):
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామ శివరలోని శ్రీ విద్యాధర సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవల్లో బుధవారం డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని శివుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తీర్థప్రసాదాలు ఇచ్చి శాలువాతో సన్మానించారు. వారితో యాదవ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మోహన్ రెడ్డి, విఠల్ రెడ్డి, మల్లయ్యా పంతుల్, రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సంగారెడ్డి, సంగయ్యా స్వామి, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం స్కీం లో దళితులకు మరో మోసం.

తొగుట మార్చ్ 26 (ప్రజా జ్యోతి ):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంల పేరుతో మరోసారి దళితులను మోసం చేస్తున్నది తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ముందు వారికి ఇట్టి అవకాశం ఇస్తానని చెప్పినారు ఏ విధంగా ఇస్తారు ఎస్సీ వర్గీకరణ పేరుతో ఇట్టి ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇష్టమని చెప్పినారు ఈ పథకము ఇస్తామన్నారు ఏ విధంగా ఇస్తారు మాలవారికి ఇస్తారా మాదిగ వారికి ఇస్తారా ఇటు పథకాల పేరుతో మాల మాదిగల మధ్య విభజిస్తున్న ప్రభుత్వము ఇకనైనా ఆలోచించాలి సిద్దిపేట జిల్లా కలెక్టర్ గారు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారు ఇట్టి విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులు ఉ న్నప్పుడు ఒక రేషన్ కార్డు కూడా లేదు ఒక కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములకు ఉంటే ఒకే రేషన్ కార్డు ఉన్నది ఇప్పుడు వారు పెళ్లిళ్లు చేసుకుని విడివిడిగా ఉన్నప్పుడు వాళ్ల పరిస్థితి ఏమిటి ఒక వ్యక్తి ఇట్టి స్కీమ్ లో దరఖాస్తు చేసుకున్నప్పుడు మరో వ్యక్తి దరఖాస్తు చేసుకుంటే ఆ వ్యక్తి దరఖాస్తు చేసుకుంటే ఆన్లైన్లో



తీసుకోవడం లేదు మరియు వాళ్ల పరిస్థితి ఏమిటి పరిస్థితి ఏమిటి 2025 ఆదయ ధృపత్రం ద్వారా దరఖాస్తు చేసుకోమన్నారు కానీ ఆ వ్యక్తి దరఖాస్తు చేసుకుంటే అతని ఆన్లైన్లో రిజెక్ట్ అయితున్నది రాష్ట్ర ప్రభుత్వము ఆధార్ కార్డు అనుబంధం చేయలే తప్ప రేషన్ కార్డు తో అనుబంధం పెట్టవద్దు అని సిద్దిపేట జిల్లా తెలంగాణ మాల మహానాడు పక్షాన ప్రభుత్వం మీ మరోసారి ఆలోచించుకోవాలని ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ గారు బీసీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ ఎస్టీ కార్పొరేషన్ మైనార్టీ కార్పొరేషన్ వివిధ శాఖల అధికారులు వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపగలరని డిమాండ్ చేస్తున్నాము

## నాసిరకంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు

రాయపోల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి
. నాసిరకంగా, ఇష్టారీతిగా సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని రాంసాగర్ మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో 1వ వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ క్రిందా రూ.10 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులలో ఇసుక వాడకుండా మొత్తం డస్ట్ వాడుతూ నాసిరకంగా నిర్మిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఏఈకి తెలియజేసినప్పటికీ కూడా అతడు పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంబంధం లేదని, బిఆర్ఎస్ నాయకులె రోడ్డు నిర్మాణ పనులు చూసుకుంటారని మాట్లాడుతున్నారన్నారు. రోడ్డు నిర్మించిన రెండు రోజులకే పగుళ్లు ఏర్పడుతున్నాయని, రోడ్డు వేసిన మూడు రోజులకు కూడా క్యూరింగ్ చేయడం లేదని ఆరోపించారు. స్థానిక నాయకులు కమిషన్లకు కక్కుర్తి పడి స్థానికులకు కాకుండా బయట వారికి కాంట్రాక్టు ఇచ్చి నాసిరకంగా నిర్మాణ పనులు చేపిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డు కింది భాగం మట్టిని తొలగించకుండా పైనే సిసి రోడ్డు పోయడం ద్వారా రోడ్డు ఎత్తు పెరిగి ఇండ్లకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ విషయాన్ని పై అధికారులతో పాటు ఇన్చార్జి మంత్రి కొండ సురేఖకు ఫిర్యాదు



చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సురేష్, రామకృష్ణ, కొండారి స్వామి, ఎండి.అన్వర్, రాజు, నర్సింలు, నవీన్, కొండారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎండ ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి: ఎంఈవో

సిర్గాపూర్ మార్చి 26(ప్రజాజ్యోతి):
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజా పూర్



ఎంపీపీస్ పాఠశాలను బుధవారం ఎంఈవో నాగారం శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ...పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు,75 మందికి 54 మంది విద్యార్థిని,విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉంటున్నందున పిల్లలను స్కూల్ బయట తిరుగనివ్వొద్దని, పాఠశాల వరండాలల్లో కూర్చో నీవోద్దన్నారు. వడ గాలులు తగిలి డి హైడ్రేషన్కు గురువుతారని, ఆరోగ్యం దెబ్బతింటుంది, అలాగే ప్రతి పాఠశాలలో విద్యార్థులకు త్రాగుటకు పరిశుభ్రమైన త్రాగు నీరు వారికి అందుబాటులో ఉంచాలన్నారు. దగ్గరిలోని పీ.హెచ్.సి నుండి ఏఎన్ఎం ల నుండి ఓఆర్ఎస్ ప్యాకెట్లు తెచ్చుకుని ఉంచుకోవాలన్నారు. అవసరం అయినప్పుడు వెంటనే వాడుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో బడి-బాట చక్కగా నిర్వహించి, డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేస్తూ, తల్లి దండ్రులకు ప్రభుత్వ బడులలో దొరుకుతున్న సౌలభ్యాలు వివరిస్తూ ఎక్కువ మంది పిల్లలు నమోదయ్యేలా అందరూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కలిసి కృషి చేయ్యాలన్నారు. నమోదులో జిల్లాలోనే ముందు వరుసలో ఉండేలా చూడాలని ఎంఈవో కోరారు.



## వెల్దుర్తి గ్రామ పంచాయతీ లో పోటా పోటీగా వేలం పాట...

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 26

వెల్దుర్తి గ్రామ పంచాయతీ 2025-26 సం సంబందించిన తై బాజార్ వేలం పాట ను బుధవారం వెల్దుర్తి గ్రామపంచాయతీలో స్థానిక తహసిల్దార్ కృష్ణ అధ్యక్షతన పంచాయతీ సెక్రెటరీ బలరాం రెడ్డి సమక్షంలో నిర్వహించారు. గత ఏడాది 7,35,000 పలికిన వేలంపాట ఈ ఏడాది కీ గాను పోటా పోటీగా సాగిన వేలం లో 10,67,000 కు గ్రామానికి చెందిన దండెం ఆదర్శ్ దక్కించుకున్నారు. రెండవ పోటీ ధారుడిగా నీరుడి భరత్ 10,66,500 గా నిలిచారు. ఈ కార్యక్రమంలో వేలం పాట సభ్యులు , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పీర్లపల్లిలో పశువైద్య శిబిరం విజయవంతం

జగదేవపూర్:మార్చి26(ప్రజాజ్యోతి)
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం లోని పీర్లపల్లి గ్రామం లో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పశువులకు సాధారణ చికిత్సలతో పాటు నట్టలమందు అలాగే ఇంకా



ఏదైనా వ్యాధులు రాకుండా ఈ వైద్య శిఖరాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ 30 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు గర్భశోక వ్యాధి చికిత్స 25 పశువులకు సాధారణ చికిత్సలు మందులు పంపిణీ 20 పశువులకు గాలి కుంట వ్యాధి 45 తెల్ల పశువులకు ముద్ద చర్మవ్యాధి టీకాలను వెయ్యడం అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, జగదేవపూర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సముద్రాల హరినాథ్, నరసింహారెడ్డి, నక్క రాములు గౌడ్ ,పీర్లపల్లి మాజీ ఎంపిటిసి మహేందర్ రెడ్డి బత్తిని మల్లేశం, మల్లికార్జున్ రెడ్డి,అమర రాము రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## మొక్కజొన్న క్షేత్ర సందర్శన

జగదేవపూర్, మార్చి26(ప్రజాజ్యోతి)
మండలంలోని జగదేవపూర్ గ్రామంలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి రాధిక సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మిషన్లో భాగంగా రైతులకు సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు, %ూరాదీ% మరియు ట్రైకోడెర్మా విరిడి ను పంపిణీ చేయడం జరిగిందని రైతులు యాసంగిలో నీరు ఉంటే పత్తి పంట తీసిన తర్వాత మొక్కజొన్న పండించినట్లయితే పంట మార్పిడి జరిగి చీడపీడల ఉధృతి తగ్గుతుందని, అలాగే ఒక ఎకరం వరి పండించే



నీటితో 5 ఎకరాలు మొక్కజొన్న పండించ వచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ ఈ ఏసంగి మండలంలోని మొక్కజొన్న 650 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయడం జరిగిందనీ గత సంవత్సరంలో పోలిస్తే మండలంలో మొక్కజొన్న విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ఈ వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఖలీల్ మరియు రైతులు అశోక్, బొక్కి గణేష్, కొత్తపల్లి రాజు, పిట్టల యాదగిరి, కొత్తపల్లి బాబు లు పాల్గొన్నారు.

## మొక్కజొన్న క్షేత్ర సందర్శన

జిల్లా వ్యవసాయ అధికారి రాధిక
మర్కూక్ మార్చి 26(ప్రజాజ్యోతి )మండలంలోని నరసన్నపేట గ్రామంలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి రాధిక సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మిషన్లో భాగంగా రైతులకు సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు, పిఎస్బి మరియు ట్రైకోడెర్మా విరిడి ను పంపిణీ చేయడం జరిగిందని రైతులు యాసంగిలో నీరు ఉంటే పత్తి పంట తీసిన తర్వాత మొక్కజొన్న పండించినట్లయితే పంట మార్పిడి జరిగి చీడపీడల ఉధృతి తగ్గుతుందని, అలాగే ఒక ఎకరం వరి పండించే నీటితో 5 ఎకరాలు మొక్కజొన్న పండించ వచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ ఈ ఏసంగి మండలంలోని మొక్కజొన్న 780 ఎకరాల



విస్తీర్ణంలో సాగు చేయడం జరిగిందనీ గత సంవత్సరంలో పోలిస్తే మండలంలో మొక్కజొన్న విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ఈ వ్యవసాయ విస్తీర్ణ అధికారి విష్ణు మరియు రైతులు సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, బాలమల్లు మరియు మహేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## చిన్నారిని పరామర్శించిన నాగరాజు

జగదేవపూర్:మార్చి 26(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం సుష్మ బసవరాజ్ దంపతుల కూతురు చిన్నారి సానిధ్య కుక్కల దాడిలో తీవ్రంగా గాయాలపాలై హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది.విషయం తెలుసుకున్న జగదేవపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ద నాగరాజు బుధవారం హాస్పిటల్ కి వెళ్లి చిన్నారిని చూసి జరిగిన సంఘటన విషయాలను తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు.ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



## జిహెచ్ఎంసి అధికారులకు ట్యాక్స్ వసూళ్లపై ఉన్న శ్రద్ధ మౌలిక వసతులపై లేదు

◆ సిపిఐ కార్యదర్శి రామకృష్ణ కే చందు యాదవ్




**శేరిలింగంపల్లి, మార్చ్ 26 (ప్రజాజ్యోతి):** ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ జిహెచ్ఎంసి అధికారులకు. మౌలిక వసతులపై లేదు అని సిపిఐ రామకృష్ణ మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21. ఈగలు దోమలు రోడ్లపై చెత్త బస్తీల లో రోడ్లను ఊడవడం లేదు శానిటేషన్ వాళ్లు శానిటేషన్ సూపర్వైజర్లను అడుగుతే మెయిన్ రోడ్లను ఉడవాలని మా ఆఫీసర్లు చెప్పారని అంటున్నారు. కనీసం వారనికొకసారి అయినా రోడ్లను ఉడవడం లేదని ప్రజలు అంటున్నారు. రోడ్లన్నీ చెత్త చెదారంతో నిండి ఉన్నాయని వాటికి తోడు దోమలు కాటు వేయడంతో మలేరియా డెంగు విష జ్వరాలు ప్రభావిలే ప్రమాదం ఉందని ప్రజలు మా గోడు ఎవరు వింటారని. ఎవరికి చెప్పుకోవాలని అర్థం కాని స్థితిలో ఉన్నామని వాపోతున్నారు. దయచేసి దోమల పొగను కొట్టాలని. బస్తిలలో రోడ్లను ఉడిపించి శుభ్రపరచాలని చెత్తను వెంట వెంటనే తొలగించాలని వీధిదీపాలను ఏర్పాటు బస్తీలలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని కోరినారు. సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రామకృష్ణ నియోజకవర్గ కార్యదర్శి. జిల్లా కౌన్సిల్ సభ్యులు కే చందు యాదవ్ మండల ఏఐటియుసి అధ్యక్షులు తుపాకుల రాములు జట్టి.శ్రీనివాస్,బి నారాయణ,రఘు, ఎస్.కొండలయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాజేశారు

◆ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పిసంజీవరెడ్డి



**కల్ హ్ర్, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు శాసనసభలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ నేతలు కాజేశారని. ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆరోపించారు. బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. 1954 కాసర ప్రకారం ప్రభుత్వ భూములుగా ఉన్న వాటిని బీఆర్ఎస్ నేతలు చేతివాటం ప్రదర్శించి పేరు మార్చుకున్నారని తెలిపారు. ఎలాంటి ఎంక్వయిరీ లేకుండా, ప్రొసీడింగ్ లేకుండా. పంచనామ పత్రం లేకుండా తమ పేర్లపై 2020లో అప్పటి కంప్యూటర్ ఆపరేటర్లతో కుమ్మక్కై ప్రభుత్వానికి చెందిన భూములను తమ పేర్లపై మార్చుకున్నారని వివరించారు . తక్షణం ప్రభుత్వం దీనిపై విచారణ చేపట్టి బాధ్యులైన వారి నుండి ప్రభుత్వ భూములను కాపాడా లని అట్టి భూములను బీద ప్రజలకు పంచేటట్లు చేయాలని చెప్పుకొచ్చారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారిని విధుల నుండి తొలగింపు

- ఇద్దరు వైద్యులకు షోకాజు నోటీసులు
- మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష



**సంగారెడ్డి, మార్చ్ 26, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** విధుల పట్ల నిర్లక్ష్యం వహి స్తున్న ఒకరిని విధుల నుండి తొలగిస్తూ, మరో ఇద్దరు వైద్యాధికారులకు షోకాస్ నోటీసులు అందించాలని, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా వైద్యధికారిణిని ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లాలో మాతా శిశు మరణాలు, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అజ్మనాజ్ ఆసుపత్రికి వచ్చిన గర్భిణులను ప్రైవేట్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నట్లు విచారణలో తేలడంతో డాక్టర్ అజ్మనాజ్ ను విధులను తొలగించాలని డిఎం అండ్ హెచ్ ఓ గాయత్రి దేవి కి ఆదేశించారు. దౌల్తాబాద్ ,మల్చల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇద్దరు డాక్టర్లకు షోకాజు నోటీసులు అందజేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023 -24 సంవత్సరం పోల్చితే 2024-25 సంవత్సరంలో మాతా శిశు మరణాలు 50% తగ్గినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే లో రిస్కు కేసులు ఏరియా ఆసుపత్రిలో వైద్యం అందించేలా చూడాలన్నారు. హై రిస్కు కేసులో రెఫర్ చేస్తున్నప్పుడు డాక్టర్లు సమన్వయంతో కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు క్రమం తప్పకుండా గర్భిణులను పరిశీలించి వారికి సూచనలు సలహాలు, పౌష్టికాహారం, మందులు వాడేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు చేయించు కునేలా చూడడంతో పాటు మందులు వాడేలా పౌష్టికాహారం తీసుకునేలా చూస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయి అన్నారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి గాయత్రి దేవి, జిజిహెచ్ సూపర్డెంట్ అనిల్ కుమార్, జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ ఎమ్మార్వో కలిసిన వివిధ సంఘాల నాయకులు



**పరిగి, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల డిప్యూటీ ఎమ్మార్వో నూతన బాధ్యతలు తీసుకున్న అనిల్ ను మండల ఉపాధ్యాయుల తోపాటు వివిధ సంఘాల నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా కో కన్వీనర్ సాలెటి, వెంకటయ్య, దోమ మండల ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దోర్నాలపల్లి శ్రీనివాస్, మంచన్పల్లి శ్రీనివాస్, వెంకటయ్య, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- జిల్లాలో 128 సెంటర్ల ద్వారా లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ఏర్పాట్లు
- ఏ గ్రేడ్ రకానికి రూ.2320 సన్న వరికి రూ.500 అదనం





**వికారాబాద్ ప్రతినిధి మార్చి 26(ప్రజా జ్యోతి) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25 రబి సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ తన ఛాంబర్ నందు రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రబీ వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండా నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. జిల్లా లో 128 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమ శాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఎఇఓలు ఇచ్చే టోకెన్ల ప్రకారము రైతులు వారి వరి దాన్యం తీసుకురావాలని, జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మద్దత్తు ధర ఎ-గ్రేడ్ రూ.2320 లు, సన్న రకానికి అదనంగా క్వింటాళు కు రు. 500 లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని, సాదారణ రూ. 2300 లు ప్రతి క్వింటాలకు ఉంటుందని అన్నారు. టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులు వారి ఆధార్ కార్డును నమోదు చేయాలన్నారు. చెక్ పోస్ట్‌ల దగ్గర రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం టోకెన్లు ఇచ్చి సెంటర్ లకు ధాన్యం వచ్చే విదంగా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వరి కొనుగోలు జరగాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. 128 సెంటర్లలో, జిల్లాలో ఒక లక్ష టన్నుల వరి ధాన్యం సేకరించే ప్రణాళిక పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా బ్యాగులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి. యస్.ఓ మోహన్ బాబు, డి. యం. సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, ఆర్‌టీఏ వెంకట్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ మోహన్ కృష్ణ, ఏజెన్సి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు 26వేల వేతనం చెల్లించాలి

- కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి
- సిఐటియు నాయకుడు శ్రీనివాస్




**తాండూర్ మార్చి 26 ప్రజాజ్యోతి :** మున్సిపల్ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతనంగా రూ 26 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ యూనియన్ అధ్యక్షుడు కే శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజు తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే ట్రాక్టర్స్, ఆటో డ్రైవర్స్ పోస్టులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరారు. మల మూత్రాలను సైతం తొలగించి పట్టణాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల వ్యక్తిగత ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు రెండవ పిఆర్ సి ప్రకారం కనీస వేతనం రూ 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల ఆర్థిక సామాజిక గౌరవాన్ని పెంచే విధంగా ఉద్యోగ భద్రత కల్పించి కార్మికుల కుటుంబా లను ఆదుకోవాలని కోరారు. ప్రతి కార్మికుడు 8 గంటల పది దినాలు మాత్రమే అమలు చేసే విధంగా చట్టం చెప్పుందన్నారు. ఈకార్యక్ర మంలో సిఐటియు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు కే రాములు,వర్కింగ్ ప్రెసిడెంట్ జె నరేష్,ఉపాధ్యక్షులు బి శ్రీనివాస్,ఎన్ వెంకటప్ప,డిలక్ష్మణ్,

యం వెంకటప్ప,సహాయ కార్య దర్శులు పి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి డివెంకటయ్య,కమిటీ సభ్యులు,డి వీరేశం,యం ఆశప్ప, బి నర్సిములు, యం అశోక్, కే శంకర్, జె రాములు పాల్గొన్నారు.

## డాక్టర్ వీరమనేనికి ఆక్స్‌ఫర్డ్ విజనరీ మెంటర్ అవార్డ్

**శేరిలింగంపల్లి, మార్చి 26 (ప్రజాజ్యోతి):** ప్రఖ్యాత వాస్తు నిపుణులు డాక్టర్ వేణుగోపాల్ రావు వీరమనేని ని లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన 13వ వరల్డ్ లీడర్స్ సమ్మిట్ లో ప్రతిష్ఠాత్మక వాస్తు శాస్త్ర, ఆధ్యాత్మిక నాయకత్వంలో విజనరీ మెంటర్ అవార్డు వరించింది. ఈ అవార్డును ఫ్రీ రిపబ్లిక్ ఆఫ్ లిబర్ల్యాండ్ అధ్యక్షుడు విట్ జెడ్లిచ్కా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీరమనేని మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ వరల్డ్ లీడర్స్ సమ్మిట్ లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఈ గుర్తింపు పొందడం ఎంతో ప్రత్యేకం అన్నారు. శాస్త్రవేత్తగా మంచి స్థాయిలో ఉన్నా మన ప్రాచీన శాస్త్రాలను ప్రోత్సహించేందుకు నా జీవితం అంకితం చేయాలని నిశ్చయించుకున్నానని తెలిపారు. ఈ గుర్తింపు మరింత ప్రేరణ ఇస్తుందన్నారు. వాస్తు, జ్యోతిష శాస్త్రంలోని అంతరార్థాలను మరింత లోతుగా పరిశోధించి, వీటి ద్వారా మానవాళికి శాంతి, సంపదను అందించగల సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడమే లక్ష్యమన్నారు. ప్రపంచం మన ఆధ్యాత్మిక సంపదను అంగీకరించాలని, మన శాస్త్రాలలోని అపారమైన జ్ఞానాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. డాక్టర్ వేణుగోపాల్ రావు వీరమనేని తన అసాధారణమైన వాస్తు, జ్యోతిష శాస్త్ర సేవలకు గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. పరిశోధన పత్రాలు, మార్గదర్శకత్వం, అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా అనేకమందికి ప్రేరణగా నిలిచారు. ఆధ్యాత్మిక నాయకత్వంలో మార్గదర్శిగా, వాస్తు, జ్యోతిష శాస్త్రాల ప్రాముఖ్యతను మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఆయన విశేషంగా దోహదపడ్డారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ మాజీ ఎంపీ వీరేంద్ర శర్మ, ఫిలిప్పీన్స్ సాయుధ దళాల కర్నల్ మైలిన్ టీ పాంగనిబాన్, ప్రముఖ రచయిత, సీడర్‌క్యూబ్ యూకే వ్యవస్థాపకురాలు డాక్టర్ ఇహుఆకు పట్రిషియా నవేకే, బ్రెంట్ (యూకే) మాజీ మేయర్ భగవాన్‌జీ చోహాన్, వరల్డ్ లీడర్స్ సమ్మిట్ యూకే చాప్టర్ కన్వీనర్, అధ్యక్షుడు అడ్వకేట్ ఉదయ్‌వీర్ సింగ్ బింద్రా తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వీఆర్




City based renowned Vaastu practitioner, Dr Venugopal Rao Veeramaneni (3rd from Left), being conferred the prestigious 'Visionary Mentor in Vastu Sciences and Spiritual Leadership' Award by H.E. Mr. Vit Jedlička, President of the Free Republic of Liberland, in a glittering ceremony as (L-R) H.E. Mr. Virendra Sharma, Former MP, House of Commons, UK; Col. Mailyn T. Panganiban, of the Armed Forces of Philippines; Dr. Ihuaku Patricia Nweke, Author, Entrepreneur & Founder, CedarCube UK; Bhagwanji Chohan, Councillor and Former Mayor of Brent UK; look on at the 13th World Leaders Summit, held at the University of Oxford, UK, today.

వీరమనేని డాక్టర్ వీఆర్ వీరమనేని ఓ ఫార్మా శాస్త్రవేత్త. రసాయనశాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. చిన్నతనం నుంచే జ్యోతిష శాస్త్రంపై ఆసక్తి ఉండడంతో పరిశోధనా శాస్త్రవేత్తగా తన వృత్తిని కొనసాగిస్తూ.. జ్యోతిషం, వాస్తు శాస్త్రాలను లోతుగా అధ్యయనం చేశారు. విశేష పరిశోధనలు చేశారు. ఈ అసమానమైన కృషి ఆయనకు మరో రెండు పీహెచ్‌డీలు అందించాయి. అందులో ఒకటి జ్యోతిష శాస్త్రంలో,మరొకటి వాస్తు శాస్త్రంలో ఒకే వ్యక్తికి మూడు డాక్టరేట్ పట్టాలు ఉండటం ఒక అరుదైన విశేషం. వాస్తు, జ్యోతిష శాస్త్రాలను శాస్త్రీయ దృక్పథంతో అనుసరించడం ద్వారా ఆయనకు విపరీతమైన ప్రజాదరణ లభించింది. అన్ని వర్గాల నుంచి అనేక మంది ఆయనకు శిష్యులుగా మారారు. ఈ ఆదరణతో పూర్తిగా జ్యోతిషం,వాస్తు సేవలకు తన జీవితాన్ని అంకితం చేశారు. డాక్టర్ వీరమనేని గ్లోబల్ స్థాయిలో ప్రాచుర్యం పొందిన నిపుణులలో ఒకరు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 50 పైగా ప్రతిష్ఠాత్మక పురస్కారాలు, బిరుదులు అందుకున్నారు.

## చందానగర్ వేముకుంటలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,మార్చ్ 26 (ప్రజాజ్యోతి):** రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంటలో సీనియర్ నాయకులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్-ఏ-ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం,శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని పిఏసి చైర్మన్ గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసంతో మంచి తనం, సంస్కారం అలవడుతుందని, మతసామరస్యానికి ప్రతీక, అందరూ కల్సి ఉండాలని, అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు విడుదల

– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 26(ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ఇందిరా మహిళా శక్తి పథకం అమలు చేస్తూ మహిళా అభ్యునతికి అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతి జైన్ తెలిపారు. అందులో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు అందిస్తుంది. వికారాబాద్ జిల్లా లో మొత్తం 10805 సంఘాలకు గాను ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు బ్యాంకు లింకేజి మరియు స్త్రీ నిధి ఋణాలకు రూ.20.35 కోట్ల రూపాయలు మంజూరి చేయడం జరిగిందన్నారు. దీనికి మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తపరుస్తూ తెలంగాణా ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) కి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలపడం జరిగింది. అదేవిధంగా మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో గాడి తప్పిని డ్రైనేజీ వ్యవస్థ..!

- రోడ్డుపై పారుతున్న మురుగు నీరు
- పారిశుద్ధ్యమా.. నీ జాడెక్కడ..?





**పరిగి, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** పరిగి మండలం కాళ్లపూర్ గ్రామలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో గ్రామంలో వాడలో మురుగు నీరు రోడ్డు పై ప్రవహిస్తుంది. రోడ్లపైకి మురికి నీరు వస్తున్న, ఎవరు పట్టించుకోకపోవడం లేదని వారి పనితీరుకు నిదర్శనంగా అని గ్రామపంచాయతీ అధికారికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని దోమల బెడద చాలా ఎక్కువగా ఉందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి ముందు రోడ్లు బురద మయమయ్యాయి అని దీంతో రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో డ్రైనేజీ వ్యవస్థ గాడి తప్పడం తో ప్రజలు అనారోగ్యంతో, దోమల బెడదతో సతమతమై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ నానా తంటాలు పడుతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపైకి మురికి నీరు వస్తున్న, అధికారులు పట్టించుకోకపోవడం వారి పనితీరు కు నిదర్శనంగా మారింది.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన మారుతీ కిరణ్ బూనేటి



**పరిగి, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను బుధవారం బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను తో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను వారితో బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి చర్చించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితిని వివరిస్తూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలియజేశారు. ఇప్పటికే ప్రజలు బిఆర్ఎస్ కి రెండుసార్లు, కాంగ్రెస్‌కు ఒకసారి అవకాశమిచ్చిన తర్వాత, ఇప్పుడు భాజపాను ఒక బలమైన ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు అని అన్నారు. ఇటీవల రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో గెలుపు సాధించడమే ప్రజలు భాజపాపై చూపిస్తున్న విశ్వాసానికి స్పష్టమైన సంకేతం అని అన్నారు.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పట్నం సాన్వి అవినాష్ రెడ్డి





**ప్రజా జ్యోతి మార్చ్ 26(షాబాద్) :** కొత్తూరులో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి గారి సతీమణి పట్నం సాన్వి రెడ్డి. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ధర్పల్లి రవీందర్ గౌడ్, కమ్మరి శ్రీను, సురేష్ గౌడ్, నాగేందర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్ రెడ్డి, నాయకులు రాజేందర్రెడ్డి, వెంకటరెడ్డి, భీమ్లాల్ నాయక్, తదితరు పాల్గొన్నారు.

## కలేర్ 'బదిలీల ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలి'

పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్



**కల్ర్, మార్చి 26 (ప్రజాజ్యోతి) :** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రం కల్ ర్ పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ నేతృవంలో ఈరోజు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు మ్యూచువల్, మరియు స్పౌస్ బదిలీలు నిర్వహించి ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని ముఖ్యమంత్రి సలహాదారుడు వేం.నరేందర్ రెడ్డిని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డిలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సిసి రోడ్డు కు శాశ్వత పరిష్కారం చూపాలి

### రోడ్డు ఆక్రమణ పై అఖిలపక్షం తీర్మానం

ఆళ్ళపల్లి, మార్చి26, ప్రజాజ్యోతి : మండల కేంద్రంలోని టిఆర్ఎస్ సీపీఐ, సిపిఐ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ఆక్రమణకు గురైన పిఆర్ సిసి రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పలువురు నాయకులు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటర్లోనే రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా ఉన్న వ్యక్తుల ఆక్రమణల షెడ్లను షాపులను తొలగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. మండల గ్రామ పెద్దల నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా తన ఉనికిని చాటుకునేందుకు వ్యక్తిగత దూషణలకు దిగుతూ మండల ప్రజలందరినీ వారి మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించడం మంచిది కాదని హితవు పలికారు. పట్టా



భూములైన ఆక్రమణలకు గురైన స్థలాలను ఇరువురు వ్యక్తులు తొలగించి మండల ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రేసు ఎల్లయ్య మలిపెద్ది లాజర్. రేసు సురేందర్, కసనబోయిన నరేష్. సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు బట్టు సురేష్ , పూణెం రంగన్న, మేస్ గోపాల్, బుద్ధి సుభద్ర, బొజ్జయ్య, కాంగ్రెస్ నాయకులు గౌరబోయిన సుబ్బారావు, గుంతోజు సదానంద చారి, సిరినోముల శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గోగ్గేల రామయ్య, సయ్యద్ అరీఫ్.ఎండి ఆదం., అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా జట్టు మెరుపు ఇన్నింగ్స్

### అత్యధిక స్కోరును ఓపెనర్లు బాదేశారు...

కొత్తగూడెం, మార్చి 26, ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రకాశం స్టేడియంలో బుధవారం స్టార్ లెవల్ , మీడియా లెవల్ జట్ల మధ్య జరిగిన స్నేహ పూర్వక క్రికెట్ మ్యాచ్లో మీడియా జట్టు మెరుపు ఇన్నింగ్స్ చేసింది. పదిహేను నిర్ణీత ఓవర్లలో మొదట బ్యాటింగ్ ఎంచుకున్న స్టార్ లెవల్ జట్టు మూడు వికెట్లు నష్టానికి 149 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన మీడియా లెవల్ జట్టు లక్ష్య సాధన కోసం కావల్సిన పరుగులను ఒపెనర్స్ బ్యాట్స్ మెన్ గా దిగిన ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ మాలోత్ అశోక్ , మరొక క్రీడాకారుడు రాకేష్ అద్భుతమైన ఇన్నింగ్స్ ప్రదర్శించారు. ఆరంభం నుంచే మెరుపు దాడి చేసి అత్యంత పరుగులను సాధించారు. ఓపెనర్ గా దిగిన అశోక్ 59 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. రాకేష్ 48 పరుగులు సాధించి నాటౌట్ గా నిలిచాడు. ఓపెనర్స్ గా దిగిన వీరిద్దరు సాధించాల్సిన 149 పరుగులకు గాని ఒక్క వికెట్ నష్ట పోకుండా 159 చేసి అబ్బుర పరిచారు. ఓపెనర్స ఇద్దరే చూడ చక్కనైనా ఇన్నింగ్స్ ప్రదర్శించి గెలుపు జట్టుకు కీలకంగా మారారు. అద్భుతమైన ఇన్నింగ్స్ ప్రదర్శించిన అశోక్ రాకేష్ లను మీడియా లెవల్ జట్టు కెప్టెన్ లక్ష్మణ్ , వైస్ కెప్టెన్ తెలంగాణ సురేష్, జట్టు కోచ్ సీమకుర్తి రామ కృష్ణ , టీమ్ సభ్యులు కొట్టి నవీన్, కౌటం శ్రీనివాస్, మాలోత్ గాంధీ, వినోద్ కుమార్, రాజేష్ చౌహాన్, రవివర్మ, నాగరాజు, దశరద్ రజువా, ఆనంద్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.




## ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత



పాఠశాలలో పదవ తరగతి పరీక్షా సెంటర్ ను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. ఈ సందర్భంగా జరుగుతున్న పరీక్ష వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరుగుతున్న మ్యాథ్స్ పరీక్షకు 250 మంది విద్యార్దులను కేటాయించగా, 100 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, పరీక్షా కేంద్రాల్లో విద్యార్దులను చెక్ చేసి లోపలికి అనుమతిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో చీఫ్ సూపరింటెండెంట్ కె. శేఖర్ రావు, డిపార్ట్మెంట్ అధికారి ఎన్. శ్రీనివాస చారీ, సిట్టింగ్ స్క్వాడ్ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎంపిహెచ్ఏ (ఎం) సిహెచ్. శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలపై కఠినంగా వ్యవహరిస్తాం..
### ఐపీఎల్ బెట్టింగ్లు, ఆన్లైన్ గేమ్లు జోలికి పోకురా యువత
### వాహనాలకు పత్రాలు తప్పనిసరి : ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను

టేకులపల్లి, మార్చి 26, ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు టేకులపల్లి సిఐ ఆధ్వర్యంలో బుధవారం మండల పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ స్థిరపడాలని సూచించారు. స్పెషల్ డాగ్స్ స్క్వాడ్ తో అనుమానం ఉన్న ప్రదేశాలను మొత్తాన్ని తనిఖీ నిర్వహించారు. గంజాయి రవాణా విక్రయాలు, ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం





కేంద్రంలోని బీ.కాలని తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్ ) ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు డిఎస్పి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. పోలీసులను ఫోన్ చేసాం మీ ఖాతా నెంబరు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంది, పోలీస్ శాఖ పరంగా మీకు సహాయం చేస్తామని తెలిపిన అటువంటి వాటిని నమ్మవద్దని మీకు అందుబాటులో ఉన్న బ్యాంకు వెళ్లాలని తెలిపారు. పోలీస్ శాఖకు బ్యాంకు ఖాతాల వివరాలు అవసరం లేదని తెలిపారు. మీకు పదేపదే ఫోన్ చేసి విసిగిస్తే మీ అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లకు తెలియని నెంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇస్తామని నమ్మించడానికి చూసి మన దగ్గర అమౌంట్ లాక్కుంటారని, అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు. ప్రతీదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు.

గంజాయి, మాదకద్రవ్యాల పై టేకులపల్లి సీఐ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని సిఐ తాటిపాముల సురేష్ అన్నారు. గ్రామాల్లో గంజాయి సాగుకు పాల్పడినా, రవాణా చేసినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దవుతాయన్నారు. మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని వారు తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్ కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. యువత ఎక్కువమంది మత్తుపానీయాలకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు వదులుకుంటున్నారని, కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో గంజాయిని వాడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, గంజాయితోపాటు, మత్తు కలిగించే కొన్ని గ్లాసులను అతికించే గమ్ము సైతం వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు సీఐ తెలిపారు.

ఐపీఎల్ బెట్టింగ్లు, ఆన్లైన్ గేముల జోలికి పోకురా యువత అని ఎస్ఐ పోగుల సురేష్ మాట్లాడుతూ ఐపీఎల్ సీజన్ మొదలు కావడంతో దేశమంతా క్రికెట్ అభిమానులు ఊగిపోతున్నారు. సాయంత్రం అయిందంటే చాలు టీవీలకు అతుక్కుపోతున్నారు. అభిమాన ఆటగాడు ఫోర్లు, సిక్సులు బాదితే కేరింతలు కొడుతున్నారు. జట్టు గెలిస్తే సంబరాలు చేసుకుంటున్నారు. అభిమానుల సంబరాలు ఇలా ఉంటే, ఇంకో వైపు ఇదే అదునుగా రాష్ట్రంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతున్నారు. పట్టణాల్లో కాకుండా పల్లెల్లోకి కూడా ఈ విష సంస్కృతి పాకుతోంది. నిర్వాహకులు దీని ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే బెట్టింగ్ పెట్టిన వారు గంటల వ్యవధిలో వేల నుంచి లక్షల రూపాయలను నష్టపోతున్నారు. ఈ ఊబిలో చిక్కుకున్న మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడడం ఆందోళన కల్గిస్తోంది. బెట్టింగ్ వలలో ప్రధానంగా యువత చిక్కుకుంటోంది. చదువుకోవాల్సిన వయసులో బెట్టింగ్లు కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారు. ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారు. రుణయాప్లను పాల్పడుతున్నారు. ఇలా యువత ప్రాణాలు తీసే స్థాయికి బెట్టింగ్ మహమ్మారి విస్తరించడం సర్వత్రా ఆందోళన కల్గిస్తోంది.


తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టి ఈ యొక్క బెట్టింగ్లకు పాల్పడకుండా చూడాలని, అలాగే ఆన్లైన్ గేమ్లు ద్వారా రమ్మీ, లూడో, పబ్జి ఇలాంటి అనేక ఆన్లైన్ గేమ్లు ఫోన్లలో ఆడి లక్ష నుంచి కోట్ల వరకు పోగొట్టుకుంటున్నారు అని ఎస్సై తెలిపారు. కార్డెన్ అండ్ సెర్చ్ లో 36 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటో, ఒక టాటా ఏసీ పట్టుకున్నట్లు వారు పేర్కొన్నారు. వీటికి సంబంధించిన సరైన పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని లేనియెడల ఈ వాహనాలను సీజ్ చేయబడుతుందని వారు తెలిపారు. వాహనాలను కొందరు వ్యక్తులు దొంగతనంగా పట్టణాల నుంచి గాని వేరే రాష్ట్రాల నుంచి గాని తీసుకొచ్చి అమాయకమైన ప్రజలకు అమ్ముతుంటున్నారు. లేక వాటిని కుదవ పెడుతున్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని, సెకండ్ హ్యాండ్ వాహనాన్ని సరైన పత్రాలు ఉన్నాయా లేవని క్షుణ్ణంగా పరిశీలించి వాటిని కొనుగోలు చేయాలని, వారి వద్ద నుంచి కొన్నట్టుగా అగ్రిమెంట్ రాయించుకోవాలని, త్వరగా నేమ్ ట్రాన్స్ఫర్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడు ఎస్సై పి. శ్రీకాంత్, ఆర్ఎస్సై కిషన్, ఆళ్లపల్లి ఎస్సై రిత్విక్ ,పోలీస్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న 'చల్లని' ప్రమాదం

### - అపరిశుభ్రత నీటితో తయారైన ఐస్ తోనే జ్యూస్ తయారీ?
### - పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రెడీమేడ్ జ్యూస్ పాయింట్లు
### - నాణ్యతా ప్రమాణాలు హుష్ కాకి
### - కొరవడిన ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ..?

**వేసవికాలం వచ్చిందంటే చాలు చల్లని జ్యూస్ పాయింట్ల వద్ద ప్రజలు బారులు తిరుతారు. భానుడి ప్రతాపం నుంచి ఉపశమనం పొందేందుకు చల్లగా ఉండే ఇష్టమైన జ్యూస్ ను తాగుతూ తాత్కాలికంగా సేద తిరుతుంటారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటూ ఫ్రూట్ జ్యూస్ తయారీని ఇష్టానుసారంగా చేస్తూ నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. వేసవి వచ్చిందంటే చాలు పట్టణంతో పాటు గ్రామాల్లో జ్యూస్ పాయింట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తూ ప్రజల ఆరోగ్యాన్ని జ్యూస్ రూపంలో క్షినింపచేస్తూ ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారనేది వాస్తవం. సహజంగా లభించే పండ్ల పేర్లతో ప్రచారం చేస్తూ వారి ఫ్లేవర్లతో తయారయ్యే ఫ్రూట్ జ్యూస్ లను తయారుచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యవహారంపై "ప్రజాజ్యోతి" ప్రత్యేక కథనం...**

ఇల్లందు, మార్చి 26, ప్రజాజ్యోతి : ముందుగా ఫ్రూట్ జ్యూస్ లు చల్లగా ఉండేందుకు వినియోగించే ఐస్ అపరిశుభ్రత నీటితో తయారు చేస్తున్నారు. సాధారణంగా తాగునీటిని




తాగే సమయంలో రూ.2 వెచ్చించి మనం మినరల్ వాటర్ నే తాగుతున్నాము. కానీ అపరిశుభ్రత నీటితో తయారైన ఐస్ ను ఉపయోగించి తయారుచేసిన జ్యూస్ ను తాగేస్తుండడంతో అనేక రోగాలు రావచ్చు. ఇక ఫ్రూట్ జ్యూస్ లు తియ్యగా, రుచిగా ఉండేందుకు వినియోగించే చాక్రీన్, ఎసెన్స్ వంటివి కాలం చెల్లినవి కావడం, నాణ్యత లేకపోవడం విశేషం. అంతేకాదు ఫ్రూట్ సలాడ్ పేరుతో విక్రయిస్తున్న జ్యూస్ లలో వినియోగించే పండ్లు కాలం చెల్లినవే. జ్యూస్ మరింత టేస్ట్ గా ఉండేందుకు ఫ్రూట్ జ్యూస్ లకు సంబంధించిన ఫ్లేవర్స్ రూపంలోని ప్రమాదకర రసాయనాలను వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల కొన్ని ప్రముఖ శీతల పానీయాల తయారీల్లోనూ నాణ్యతా ప్రమాణాలను పాటించడం లేదనే విషయాన్ని ప్రచార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న మనం సహజంగా తయారు చేస్తున్నారనుకుంటున్న జ్యూస్ లు చల్లగా ప్రజల ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఇకపోతే ఈ తంతు మొత్తాన్ని అరికట్టాల్సిన సంబంధిత



ఆహార భద్రతా అధికారులు వీటిపై కన్నేసిన పాపాన పోలేదనేది సత్యం. దీంతో ఫ్రూట్ జ్యూస్ తయారీల పేరుతో ప్రజల ప్రాణాలను హరించే విధంగా తయారిదారుల వ్యవహారం 3 జ్యూస్ లు... 6 ఫ్రూట్ సలాడ్ లుగా కొనసాగుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ళ వరకూ ఇష్టంగా తినే పుల్ల ఐస్ క్రీమ్ ల నుండి కప్పు ఐస్ క్రీమ్ ల తయారు సైతం అపరిశుభ్ర నీటితోనే తయారు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఐస్ క్రీమ్ ల తయారీలో వినియోగించే రసాయనాలు, ఎసెన్స్, చాక్రిన్ వంటి పదార్థాలలో నాణ్యతను పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాల్లో వినియోగించే నీటిని, పదార్థాలను ఆహార భద్రత అధికారులు తనిఖీలు చేయడం లేదనేది తేటతెల్లమవుతుంది. ఇప్పటికైనా ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఐస్ క్రీమ్, ఫ్రూట్ జ్యూస్ తయారీ లపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది లేనిపక్షంలో ఇన్ ఫెక్షన్ తో ప్రజా ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఇంత జరుగుతున్నా కానీ సంభందిత ఫుడ్ సేఫ్టీ అధికారులు జ్యూస్ స్టాల్స్ తో పాటు ఇష్టనుసారంగా నాణ్యత ప్రమాణాలు పాటించని రెస్టారెంట్ లపై తనిఖీలు చేయకపోవడం వెనుక మామూళ్ల అందుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తును వదిలి ప్రజల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించి ఇలా ప్రజలను రోగాల పాలు చేసే జ్యూస్ స్టాల్స్, రెస్టారెంట్ లపై తనిఖీలు నిర్వహించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## బంకా.బాబు ను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ, గుర్రాలపాడు కి చెందిన బాంకా.బాబు అనారోగ్యం తో ఖమ్మం లోని స్థంబాద్రి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న



విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి ఆస్పత్రికి వెళ్లి బంకా.బాబు ను పరామర్శించి కి 3000 ఆర్థిక సహాయం అందించారు.అలాగే ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ నాయకులు కొర్ని.సీతారాములు, కల్లెం.శేష్ రెడ్డి, నవీన్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఆడపిల్లలే బంగారు తల్లులు

### కల్లూరు మండల స్పెషల్ ఆఫీసర్ సునీత

కల్లూరు మార్చి 26(ప్రజా జ్యోతి): రానున్న రోజుల్లో ఆడపిల్లలదే బంగారు భవిష్యత్తు అని పుట్టబోయే ఆడపిల్లలందరూ మా బంగారు తల్లులని కల్లూరు మండల స్పెషల్ ఆఫీసర్ సునీత అన్నారు.ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన కల్లూరు జిపి పరిధిలో డబల్ బెడ్ రూమ్ గృహాల వద్ద ఆడపిల్లకు జన్మనిచ్చిన కంద్రాతి అశ్విని బాలింత గృహంలో నిర్వహించిన బేటి జన్మోత్సవ్ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీత పాల్గొని అశ్విని కుటుంబాన్ని అభినందించి,భర్త అత్త మామలను శాలువాలతో సన్మానించి స్వీట్ బాక్స్ ను, ప్రశంసా పత్రాన్ని అందించారు. సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మార్చ్ నెలలో పుట్టిన ఆడపిల్లల కుటుంబాలను న్యూ బోర్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాం లో భాగంగా సన్మానించామన్నారు. సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షతను తొలగించి పుట్టిన ఆడపిల్లలను ప్రోత్సహించాలని ప్రాజెక్ట్ పరిధిలో పుట్టిన ఆడపిల్లల తల్లిదండ్రులను కుటుంబాన్ని ప్రతి బుధవారం వారి ఇంటి వద్దకు వెళ్లి సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాంబశివుడు,ఎంపీడీవో చంద్రశేఖర్,ఏసిడిపిఓ రత్తమ్మ, పంచాయతీ ఈవో నాగేశ్వరరావు,ఐసిడిఎస్ సూపర్వైజర్లు సంధ్యారాణి, సుజాత,భవాని,వెంకటమ్మ అంగన్వాడి టీచర్ జమున తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట జిల్లాకు ధర్మ బిక్షం పేరు పెట్టాలి

### గౌడ జర్నలిస్టుల డిమాండ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మ బిక్షం పేరు నామకరణం చేయాలని గౌడ జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం 14వ వర్ధంతి సందర్భంగా ధర్మ బిక్షం చౌక్ వద్ద ఆయన విగ్రహానికి గౌడ్






జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం గౌడ్ జర్నలిస్టులు మీడియాతో మాట్లాడుతూ కల్లుగీత కుటుంబంలో జన్మించిన ధర్మభిక్షం కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రమించారని అన్నారు.ఆయన కృషి ఫలితంగానే ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అమలులోకి వచ్చిందన్నారు.గీత కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన మహానీయుడు ధర్మభిక్షం అని అన్నారు.1957లో వరంగల్ జిల్లా గార్ల గ్రామంలో గీత పనివారల తొలి సంఘం ఏర్పడిందన్నారు.గీత వృత్తిని నిర్వీర్యం చేసేందుకు గతంలో ఎన్నో కుట్రలు జరిగాయని,ధర్మభిక్షం ఆ కుట్రలను తిప్పకొట్టారని అన్నారు.మరియు అంతేకాకుండా ప్రజా ఉద్యమ క్షేత్రంలో చట్టసభల్లో పేదల పక్షాన నిలబడి,వారి తరపున కలబడిన వ్యక్తి ధర్మభిక్షం అని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఐత బోయిన రాంబాబు గౌడ్,రాపర్తి మహేష్ గౌడ్,గుణగంటి సురేష్ గౌడ్,సిగ సురేష్ గౌడ్,లింగాల సాయి గౌడ్,తండు నాగేందర్ గౌడ్,బూరా శ్రీనివాస్ గౌడ్,పులుసు నాగరాజు గౌడ్,గుడిపాటి రామకృష్ణ ,ఎరుకల సైదులు గౌడ్,తందారపల్లి శ్రీనివాస్ గౌడ్,రాగిరి మల్లేష్ గౌడ్,జలగం మధు,ఉయ్యాల నరసయ్య గౌడ్,దోసపాటి అజయ్ గౌడ్,తండూ వెంకన్న గౌడ్ ,పుట్ట రాంబాబు గౌడ్ తదితరులు ఉన్నారు.

## భూతగధాల్లో ఘర్షణ కత్తితో ఒకరిపై దాడి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 26 (ప్రజా జ్యోతి): వ్యవసాయ పొలం మేర విషయంలో ఇద్దరు దాయాదుల మధ్య జరిగినటువంటి ఘర్షణలో ఒకరికి గొంతు పై తీవ్ర గాయమైన సంఘటన బుధవారం మధ్యాహ్నం గుడెబల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా క్రిష్ణా మండలం గుడెబల్లూరు గ్రామ నల్లగట్టు సమీపంలోని వ్యవసాయ పొలం దగ్గర భూతగదాలతో దాయాదుల మధ్య జరిగిన ఇరు





వర్గాల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. అంతే కాకుండా,ఒకరిపై మరొకరు కర్రలు కత్తితో దాడులకు పాల్పడ్డారు,దాడిలో వివేక్ (24) అనే వ్యక్తి గొంతుపై అతని దాయాది శంకర్ (40) అనే వ్యక్తి కత్తితో దాడి చేసినట్లు బాధితుడు తెలిపాడు. ఇద్దరు దాయదుల మధ్యలో జరిగిన ఘర్షణలో వివేక్ గొంతు తీవ్ర గాయం కావడంతో పరిస్థితి విషమించడంతో చికిత్స కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం: వాకిటి శంకర్, వాకిటి వివేక్ అనే ఇద్దరు దాయాదులు ముందుగా గుడెబల్లూరు గ్రామంలోని వారి ఇండ్ల దగ్గర కొద్దిపాటి గొడవ కావడంతో అది కాస్త పెరిగి గత కొంతకాలంగా ఉన్న భూతగాతాలతో నల్లగట్టు సమీపంలో ఉన్నటువంటి పొలం వద్ద అంజదా 10 గుంటల భూమికోసం చిన్నపాటి గొడవ కాస్త తీవ్ర గర్జనకు దారి తీసింది అని ఇద్దరు మధ్యలో జరిగిన ఘర్షణలో వాకిటి శంకర్ అనే వ్యక్తి వాకిటి వివేక్ పై కత్తితో దాడి చేసినట్లు బాధితులు తెలిపాడు. అయితే ఈ 10 గుంటల భూమి కోసం గత కొంత కాలంగా దాయాదుల మధ్య భూతగదాలు కొనసాగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘర్షణ పై మఖ్తల్ సీఐ రామ్ లాల్ ను వివరణ కోరగా బాధితుడు వివేకిచ్చిన ఫిర్యాదు మేరకు వాకిటి శంకర్ అతని భార్య గీత పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## భద్రాచలంలో కుప్పకూలిన ఆరందతస్థుల భవనం

మొదటిపేజీ తరువాయి..

భవనం కుప్పకూలిపోయింది. భవనంలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది.. ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. జేసీబీలతో శిథిలాలను తొలగిస్తున్నారు. మృతదేహాలను వెలికితీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాస్ రావు పారిపోయాడు. ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఇంటి యజమాని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్థుల భవనం ఒక్కసారిగా నేలమట్టం అయ్యింది. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయారని అనుమానిస్తున్నారు. వెంటనే పోలీసులు బృందాలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. భవనం కింద చిక్కుకుని పలువురు మృతి చెందినట్లు సమాచారం. భద్రాచలం పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్‌లో ఆరంతస్తుల మేర స్లాబ్ నిర్మాణం చేపట్టి వదిలేశారు. ఈ భవనం బుధవారం మధ్యాహ్నం హఠాత్తుగా కుప్పకూలింది. భవనం కూలిపోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పాత భవనంపైనే మరో నాలుగు అంతస్తులు నిర్మిస్తుండగా ప్రమాదం జరిగింది. నిర్మాణంలో లోపాల వల్లే ఘటన జరిగినట్టు అధికారులు భావిస్తున్నారు. నిర్వాహకులు ట్రస్ట్ పేరుతో విరాళాలు సేకరించి భవన నిర్మాణం చేపట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఐటీసీ నుంచి క్రేన్లు, పొక్లెయిన్లు రప్పిస్తున్నారు. కూలిన భవనం పక్కనే ఓ ఆలయం కూడా నిర్మిస్తున్నారు.నాశిరకం నిర్మాణం చేయడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుందని అంటున్నారు. ఓ పాతభవనంపై మరో నాలుగు అంతస్థులు కొత్త భవనాన్ని నిర్మిస్తున్నారు. గత ఏడాది పంచాయతీ సిబ్బంది నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ఎలా నిర్మిస్తారని ప్రశ్నించడంతో అప్పటి నుంచి నిర్మాణం నిలిచిపోయింది. ఒకవేళ భవనం ప్రారంభోత్సవమై భక్తులు ఉండి ఉంటే పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగి ఉండేదని ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం పనులు జరుగుతున్న సమయంలో భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. అయితే భవన యజమాని భార్య చెబుతున్న ప్రకారం.. ఇద్దరు కూలీలు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే శిథిలిలాల కింద ఎంతమంది ఉన్నారనేది తొలగింపు తరవాత బయటపడనుంది. నిర్మాణంలో నాణ్యత లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు భావిస్తున్నారు.

# అడిగే వారేరి...?

- ఏజెన్సీలో మిధ్యగా మారుతున్న విద్య
- పంతులు సక్కంగా వత్తలేరు
- పెద్దసారుల పట్టింపు లేదు..
- బడి పిల్లలకు కారం మెతుకులే..
- పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకమే



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని పాలన ప్రభుత్వాలు విశ్వ ప్రయత్నం చేస్తున్నప్పటికి కొందరు ఉపాధ్యాయుల నిర్లక్ష్యం మూలంగా అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో విఫలమవుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల పనితీరు చూస్తే నివ్వెర పోక తప్పదు. తరగతి గదిలో సరిపడా విద్యార్థులు ఉన్నప్పటికీ సకాలంలో వాళ్లకు విద్యను అందించేందుకు నియమించబడ్డ ఉపాధ్యాయుల నిర్లక్ష్యం మూలంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాల లో విద్య మిధ్యగా మారుతుంది. నాణ్యమైన విద్యాబోధన అందని ద్రాక్షగా మిగులుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలంలోని పూర్తిగా ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల పనితీరు చూస్తే ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా మిగులుతుంది. బడులు విడిచి వారి వారి సొంత పనులకు నిమగ్నం అవుతున్నారు.

లక్ష్మీదేవి పల్లి మార్చి 26, (ప్రజాజ్యోతి : ఉపాధ్యాయులు లేక విచ్చలవిడిగా విద్యార్థులు దట్టమైన పిచ్చి మొక్కలలో ఆటలాడుతున్నారు. చింత వర్రే ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గడిచిన మంగళవారం రోజు ప్రజా జ్యోతి పరిశీలనకు వెళ్ళింది. ఆ క్రమంలో నిర్వహించాల్సి ఉంటుంది. విధులు నిర్వహించే సమయంలో ఉపాధ్యాయుడికి అనుమతి ఎలా ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు. అనుమతించిన మైలారం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం సదరు ఉపాధ్యాయుడు స్థానంలో వేరొక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేస్తే మంచిగా ఉండేదని,



పాఠశాలలో ఎవరు ఉపాధ్యాయులు లేరు. హాజరైన విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయుడు లేక విచ్చలవిడిగా ఆడుకుంటున్నారు. పాఠశాలలో నిర్వహించే మధ్యాహ్న భోజనాన్ని సదరు ఉపాధ్యాయులు పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం లేక విద్యార్థులు కారం మెతుకుల తోటే సరిపెట్టుకున్నారు. ఉపాధ్యాయుడు ఎక్కడికి వెళ్లారని విద్యార్థులను ప్రశ్నిస్తే మా బడికి వచ్చే మాస్టారు మైలారం ప్రాంతంలో ఉన్న పాఠశాలలకు వెళ్లారని చెప్పడంతో అక్కడికి చేరుకున్న ప్రజాజ్యోతి సంబంధిత ఉపాధ్యాయుడు మైలారం పాఠశాలకు వచ్చారా లేదా అనే విషయాన్ని సంబంధిత ఉపాధ్యాయులని ఆరా తీయడంతో మైలారం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రాజమౌళి వివరణ ఇస్తూ చింతవర్రే లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు తన వ్యక్తిగత బిల్లుల సమర్పణకు తన అనుమతి తీసుకుని వెళ్లారని చెప్పుకొచ్చారు.

అయితే వేసవిలో ఒక్క పూట బడులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 :30 గంటల వరకు ఉపాధ్యాయుడు లేక పాఠశాల విద్యార్థులు విచ్చల విడిగా బయట తిరుగుతున్నారని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరిగినా ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. గతంలో ఇదే చింతవర్రె పాఠశాలలో పలు సంఘటనలు చోటుచేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. అయినప్పటికీ ఉపాధ్యాయుడు 10 :30 గంటలకే విధులు నిర్వహించు సమయంలో ఎలా వెళ్లి పోయాడని కాంప్లెక్స్ హెచ్ ఎం ఎలా అనుమతి ఇచ్చారని పలువురు విమర్శిస్తున్నారు. ఇదే మండలంలో తొక బందాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు లేక పాఠశాల వెల వెల పోయింది. అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని ప్రజాజ్యోతి వివరణ కోరితే కాంప్లెక్స్ హెచ్ ఎం అనుమతి తీసుకునే సెలవు పెట్టానని చెప్పుకొచ్చారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులకు బోధించేందుకు ఎవరూ లేకపోవడంతో పక్కనే ఉన్న అంగన్ వాడీ కేంద్రంలో చదువుకుంటున్నారు. అయితే కాంప్లెక్స్ హెచ్ ఎం సదరు ఉ



పాధ్యాయుడికి సెలవు అనుమతి ఇవ్వడం సబబుగానే ఉన్నప్పటికీ పాఠశాల మూతపడకుండా వేరొక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని తల్లితండ్రులు అభిప్రాయ పడుతున్నారు. ఈ విషయంలో కాంప్లెక్స్ హెచ్ ఎం వివరణ ఇస్తూ మైలారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సింగిల్ టీచర్స్ పని చేసే పాఠశాలలు ఉన్నాయని , ఈ కాంప్లెక్స్ పరిధిలో ఒక సిఆర్పి మాత్రమే పని చేస్తున్నారని, తొక బందాలకు ఉపాధ్యాయుడుని ఏర్పాటు చేయడం కొంచెం కష్టమైందని చెప్పుకొచ్చారు.

దీనిని బట్టి చూస్తే ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ బడులలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని , ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేసే పాఠశాలలో వంతులు వారీగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా లక్ష్మీదేవిపల్లి మండలంలో ఏజెన్సీ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ బడులను పర్యవేక్షించాల్సిన బాధ్యత విద్యాశాఖ ఉన్నతాధికారులపై ఉందని, దృష్టి సారించాలని విద్యార్థుల తల్లితండ్రులు వేడుకుంటున్నారు.

# ఉన్నత స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆర్థికంగా బలోపేతం కావడం మహిళలకు కీలకం**

**గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మనం ఎన్నుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తనికెళ్ళలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల చిన్న చూపు ఉన్న దశలో ఎలాంటి చర్చ లేకుండానే మహిళలకు ఓటు హక్కును మన భారత దేశం కల్పించిందని అన్నారు. ఆర్థికంగా బలోపేతం కాక పోవడమే మహిళల పట్ల ఉన్న వివక్షకు కారణమని గమనించిన ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు ప్రారంభించిందని అన్నారు. చదువులో బాలుర కంటే అధికంగా బాలికలు రాణిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్ల పుడితే గర్వ కారణం అని చాటి చెప్పేందుకు జిల్లాలో గర్ల్ ప్రైడ్‌లి అనే వినూత్న కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, జిల్లాలో ఎక్కడ ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారి స్వీట్ బాక్స్ తో వెళ్ళి ఆ కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం సంక్షేమ హాస్టల్లో ఉన్న బాలికలకు అధిక బాధ్యత ఉందని, మిమ్మల్ని ఆదర్శంగా తీసుకునేందుకు చాలామంది ఎదురు చూస్తున్నారని, మీరు రాణించి అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకొని నలుగురికి ఆదర్శం కావాలని కలెక్టర్ తెలిపారు. గత తరాల మహిళలకు చదువుకునేందుకు అవకాశాలు లభించలేదని, తన అమ్మమ్మ పెళ్లి తర్వాత చదువుకున్నారని, ప్రస్తుతం విద్యార్థినులు ఉన్నారని, వీరికి ప్రైవేట్ కంపెనీలోఅవకాశం కల్పిస్తే తప్పనిసరిగా రాణిస్తారని, కంపెనీలకు విశ్వాసంగా ఉంటూ వాటి అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. చిన్నతనంలో 7వ తరగతి చదివే సమయంలో అవకాశం మాత్రమేనని, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో అనేక అవకాశాలు వస్తాయని, మన ప్రతిభను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇంటర్వ్యూ ప్రక్రియను పరిశీలించారు. అంతకు





తమ కుటుంబం అంతా చదువుకొని మంచి స్థానంలో ఉండేందుకు అమ్మమ్మ కారణమని, తన భార్య కూడా యూపిఎస్సి రాసి ఢిల్లీలో ఉన్నత బాధ్యతలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలకు ధైర్యం కల్పించి ఎన్నికల విధులు కేటాయిస్తే చిత్తశుద్ధితో నిర్వహించి నాలుగు కోట్ల నగదు, మద్యం, బంగారం జప్తు చేసి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణలో కీలకమైన పాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. మహిళలకు చేయలేని పని అంటూ ఏదీ ఉండదని, మనలో ఉన్న సామర్థ్యంపై నమ్మకం పెంచుకోవాలని అన్నారు. మన జీవితంలో ధైర్యం చేస్తేనే పైకి ఎదుగుతామని, ఇతరుల మాటలు పట్టుకుంటే ఏమీ సాధించలేమని అన్నారు. ప్రతి రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యాన్ని ప్రతి మహిళ నిర్దేశించుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ విద్యా సంస్థలలో ఉత్తమమైన ప్రతిభ కలిగిన విజయలక్ష్మి మేడం అనే టీచర్ బోధన పద్ధతులు మార్చి తనపై తీసుకున్న శ్రద్ధ కారణంగానే తాను నేడు కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని అన్నారు. టీచర్ల విలువ ఎప్పటికీ మర్చిపోవద్దని, వారి శ్రమ ఫలితం వృధా కాకుండా ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మనం మరో నలుగురికి సహాయం చేయాలని, సమాజంలో ఇతరుల అభివృద్ధికి మనం తోడ్పాటు అందిస్తే వచ్చే సంతృప్తి మరో కార్యక్రమంలో ఉండదని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి మాట్లాడుతూలి మా పాప మా ఇంటి మణి దీపం అనే కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చదువు మాత్రమే మనల్ని కాపాడుతుందని, ఈ అంశం ప్రతి మహిళ గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రస్తుత జాబ్ మేళాలో మనకు వచ్చేది మొదటి

ముందు ప్రిన్సిపాల్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురుకులం నిర్వహణ, అభివృద్ధి పనులపై సమీక్షించారు. జాబ్ మేళాలో వచ్చిన కంపెనీలు, ఉపాధి అవకాశాల గురించి చర్చించారు. జాబ్ మేళాలో ఎంపికైన మహిళలకు ఫైనాన్షియల్ ప్లానింగ్ పై శిక్షణ అందించాలని అన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన చాలా ముఖ్యమని అన్నారు. ప్రస్తుతం వచ్చే జాబ్స్ ఎలా ఉంటాయ్, భవిష్యత్తులో ఎటువంటి అవకాశాలు వస్తాయి, ఎటువంటి కోర్సులు నేర్చుకోవాలి, రాబోయే రోజుల్లో మరో డీగ్రీ ఎలా పొందాలి వంటి అంశాలను ప్లాన్ చేసుకునేలా మహిళలను సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. గురుకుల హాస్టల్ లో ఫర్నిచర్, బుక్స్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. మార్చి లోపు గ్రౌండ్ చేసేందుకు ఆస్కారం ఉన్న ప్రతిపాదనలు మాత్రమే పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రజిత, ఉపాద్యాయులు, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థినులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

మొదటిపేజీ తరువాయి..

వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు. ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో చూపించామని అన్నారు. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యను అందిస్తామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ పోలీసులు స్వేచ్ఛగా కేసులు నమోదు చేస్తున్నారని.. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతల చెప్తేనే కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. మంథనిలో అడ్వకేట్ దంపతుల మర్డర్ జరిగితే.. ఈ ఘటనలో పోలీసులు ఎలా వ్యవహరించిన తీరు అందరి చూశారని విమర్శించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఇప్పుడు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన టీజీ న్యాబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కొత్త పోస్టులు మంజూరు చేశామని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని పోలీసులు కేసులు వేగంగా పరిష్కరిస్తున్నారని కొనియాడారు. సైబర్ నేరాలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నామని.. సైబర్ సెక్యూరిటీ యావత్ దేశం సమస్య అని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని.. ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మానిటరింగ్ చేయాలని నిర్ణయించామని తెలిపారు. ట్రాఫిక్‌కు సంబంధించి అదనపు సిబ్బందిని నియమించామని గూగుల్ మ్యాప్ ఉపయోగించుకుని ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇతర మెట్రో సిటీలతో పోల్చితే.. మన ట్రాఫిక్ నియంత్రణ బాగుందని అన్నారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాలను మరింత పటిష్టం చేస్తున్నామని అన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967